వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారమ్

వైజాగ్ మీడియా ట్రైనింగ్ సెంటర్
ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాలో రిపోర్టింగ్- డిటిపి- ప్రింటింగ్- వీడియో ఫిల్మింగ్- సీడ్ ఎడిటింగ్- మార్కెటింగ్- అడ్వర్టైజింగ్‌లలో ఉచిత శిక్షణ కారకు సంప్రదించండి.
9393949345

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 103 విశాఖపట్నం, 29 జనవరి 2023 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

వైసీపీ టీడీపీ రెంటినీ ఓడించాలి : జీవీఎల్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం ఏపీ బిసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేసన శంకర్ రావు ఇతర బిసీ సంఘ ప్రతినిధులతో బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహారావు సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా జీవీఎల్ మాట్లాడుతూ బిసీలకు రాష్ట్రంలో సరైన రాజకీయ ప్రాధాన్యత లేదని, దామాషాకు తగినవిధంగా వైసీపీ,టీడీపీలు సీట్లను కేటాయించడం లేదని ఈ విషయంలో వైసీపీ టీడీపీలు రెండూ బీసీ లను మోసం చేస్తున్నాయని, బిసిలను కేవలం ఎన్నికలకు ఉపయోగపడే అంశంగా మాత్రమే చూస్తున్నాయని అన్నారు.

బిసీ సామాజిక వర్గానికి చెందిన మోడీ గారిని దేశ ప్రధానిని చేసిన ఘనత కేవలం బిజెపికి మాత్రమే సాధ్యమైందని, రాష్ట్రంలో అధికారం కేవలం కొన్ని వర్గాలకు మాత్రమే పరిమితమైంది అని,దీని వలన బిసిలు అధికారానికి దూరమయ్యారని, కేవలం బిజెపి ద్వారా మాత్రమే బిసీలకు సరైన రాజకీయ ప్రాతినిధ్యం లభిస్తుందని ఎంపీ జీవీఎల్ వ్యాఖ్యానించారు..ఈ సమావేశంలో ఏపీ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశన శంకర్ రావు, కార్యదర్శి నగ మల్లేశ్వర రావు, ఉత్తరాంధ్ర పొలిటికల్ జే ఏ సి కన్వీనర్ గొర్లే శ్రీనివాస నాయుడు, కార్యవర్గ సభ్యులు ద్వారక శ్రీను,గోపి తదితరులు బిజెపి ఎంపీ జీవీఎల్ నరసింహా రావుని కలిసి వినతి పత్రం

అందజేశారు.

రాజ్యసభ సభ్యులు జివిఎల్ నరసింహారావు మీడియా సమావేశం ప్రధానాంశాలు

భీమవరంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో కేంద్రమంత్రి మురళీధరన్, సునీల్ దేవధర్, శివప్రకాష్ జి తదితర ప్రముఖులు పాల్గొనడం జరిగింది..

ప్రత్యామ్నాయం బీజెపీ నే.

ఏపీలో రాష్ట్ర విభజన తర్వాత సరైన పాలన లేదని . ఎనిమిదిన్నరేళ్లలో కుటుంబ, వారసత్వ పాలనతో అభివృద్ధి కుదేలైంది. ప్రత్యామ్నాయ వ్యవస్థ కేవం బిజెపి కలయికతో రావాలి - అని పార్టీ పెద్దలు చెప్పడం జరిగింది..

తదుపరి ఎన్నికల్లో వైసీపీ టిడిపి లు రెండూ పోవాలి.

కానీ కొందరు అప్పుడే దీనికి వక్రభాష్యాలు చెపుతున్నారని వైసీపీకి ప్రత్యామ్నాయ ప్రభుత్వం రావాలి ,కానీ అది టిడిపి మాత్రం కాదు. భ్రమలు వద్దు.

బిజెపి జనసేన కలిసే ఉన్నాయి

బిజెపి జనసేనా కలిసే ఉన్నాయి. ఆ విషయం మేమూ, జనసేనా చెపుతుంటే కాదు కాదని కొందరు ప్రచారం చేయటం ఏమిటి? పవన్ కల్యాణ్ చెప్పిన విషయాలను ఎవరికి అనుకూలంగా వారు అర్థాలు తీసుకుంటున్నారు. బిజెపి తో కలిసి ఉన్నామని పవన్ చెప్పున్నారు.

వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా బిజెపి పోరు..

వారసత్వ రాజకీయాలకు బిజెపి దూరం. కానీ ఈ ప్రాంతీయ పార్టీలు వారసత్వంగా పార్టీలను తమ వారసులకు రాసి ఇస్తున్నాయి. కుటుంబమయం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తే ఎలా? రానున్న ఎన్నికల్లో ఈ వారసత్వాల మీదే మా పోరు.

రాష్ట్ర ప్రభుత్వంది పూర్తిగా హిందూ వ్యతిరేక వైఖరి..

ఈ రాష్ట్రంలో హిందూ వ్యతిరేక వైఖరి పెరిగింది. తిరుమల దేవుడినించి భక్తులను దూరం చేస్తున్నారు. బిజెపి తప్ప ఎవరూ గొంతెత్తటం లేదు.

రానున్న పార్లమెంటు సమావేశాల్లో ప్రత్యేకంగా విశాఖ, ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ప్రశ్నలు.

వచ్చే మంగళవారం నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు మొదలవుతాయనీ. విశాఖ,

(మిగతా 2లో)

ప్రతిష్టాత్మకంగా విశాఖలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు

ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ వేదికగా కీలక అడుగు వేస్తున్నారు. ఏపీ ప్రభుత్వం మార్చి నెల 2,3 తేదీల్లో విశాఖ కేంద్రంగా గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ నిర్వహణకు నిర్ణయించింది. ఈ సమ్మిట్‌ను ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. జాతీయ-అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలను ఇందు కోసం ఆహ్వానించింది. పలు దేశాల్లో - నగరాల్లో ఈ సమిట్ పైన ప్రచారాలు చేస్తోంది. ఇదే సమయంలో ఢిల్లీ వేదికగా ముఖ్యమంత్రి జగన్ గ్లోబల్ ఇన్వెస్ట్స్ సమిట్ కు సంబంధించి ఢిల్లీలో ఈ నెల 31వ తేదీన కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. అటు పాలనా పరంగా.. ఇటు రాజకీయంగా విశాఖ సమ్మిట్ ను సక్సెస్ చేసందుకు ఢిల్లీ కేంద్రంగా కీలక అడుగులు వేస్తున్నారు. అదే రోజు ప్రధానితోనూ ముఖ్యమంత్రి భేటీ కానున్నారు.

విశాఖలో మార్చి 2,3 తేదీల్లో జరిగే ఈ గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆతిథ్యం వహిస్తోంది. ఇప్పటికే ఈ సమ్మిట్‌కు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ సమీక్షలు నిర్వహించారు. ప్రత్యేకంగా మంత్రులు-అధికారులతో టీం ను ఏర్పాటు చేసారు. ఈ సదస్సుకు జాతీయ - అంతర్జాతీయంగా ప్రముఖ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. దాదాపు 2500 మంది ప్రతినిధులు హాజరవుతారని ఏపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ సదస్సు

ద్వారా రాష్ట్ర భవిష్యత్ మారుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ లో శంకుస్థాపనలు, అగ్రిమెంట్ లు, ప్రారంభోత్సవాలు జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది. ఏరో స్పేస్ డిఫెన్స్., గ్రీన్ ఎనర్జీ,. టెక్స్ టైల్, టూరిజం, అగ్రికల్చర్, ఫార్మా, ఎంఎస్ఎంఈలకు ప్రాధాన్యత ఈ సదస్సులో ప్రాధాన్యత ఇస్తున్నారు.

ఢిల్లీ వేదికగా సీఎం జగన్ ప్రజెంటేషన్ విశాఖలో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ సమ్మిట్ కు సంబంధించి ముఖ్యమంత్రి జగన్ ఈ నెల 31న ఢిల్లీలో కర్టెన్ రైజర్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని హొటల్ లీలా ప్యాలెస్ లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసారు, ఈ సమావేశంలో సీఎం జగన్ ఏపీలో పెట్టుబడి అవకాశాలు.. ప్రభుత్వ పరిశ్రమల పాలసీ..ఏపీలో పరిశ్రమలకు ఇస్తున్న ప్రాధాన్యతలను వివరించారు. ఇదే సమయంలో.. రాష్ట్రంలో ఏపీకి ఉన్న సుదీర్ఘ సముద్రతీరం..రాష్ట్రంలో కొత్తగా వచ్చిన పోర్టులు..కనెక్టివిటీ గురించి వివరించనున్నారు. పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, మానవ వనరుల లభ్యతను పారిశ్రామిక వేత్తల ముందు అవిష్కరిస్తారని అధికారులు వెల్లడించారు. ఏపీకి రావాలని..పెట్టుబడులు పెట్టాలని ముఖ్యమంత్రి ఈ వేదిక ద్వారా ఆహ్వానించనున్నారు. 2019 నుంచి 2022వరకు సగటున ఏడాదికి పెట్టుబడులు రూ. 15,693 కోట్లు వచ్చాయని వెల్లడించారు.

ముఖ్యమంత్రి జగన్ ఈ సమావేశంతో పాటుగా రాజకీయంగానూ 31న ఢిల్లీ టూర్ ప్రాధాన్యత సంతరించుకుంది. ముఖ్యమంత్రి అదే రోజు ప్రధాని మోదీతో సమావేశం కానున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఆ సమావేశాలకు ముందే ప్రధానితో భేటీ అవుతారని సమాచారం. ఎన్నికల ఏడాది కావటంలో పోలవరంకు పెండింగ్ నిధులతో పాటుగా అడహక్ నిదులు విడుదల పైనా ప్రధానితో చర్చించే అవకాశం ఉంది. అదే విధంగా ఏపీలో కొత్త పాత్రులు..మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ముఖ్యమంత్రి జగన్ ఢిల్లీ టూర్ రాజకీయంగా - పాలనా పరంగా కీలకంగా మారనుంది.

భయం నా బయోడేటాలోనే లేదు: నారా లోకేష్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర రెండో రోజు కొనసాగుతోంది. కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలం నలగామపల్లిలో ఆయన పాదయాత్ర సాగుతోంది. మధ్యలో నిర్మాణాలు నిలిపివేసిన వాల్మీకి, కురుబ వర్గాలకు చెందిన సామాజిక భవనాలను లోకేష్ పరిశీలించారు. తెలుగుదేశం పార్టీ హయాంలో రూ.10 కోట్లతో వీటిని ప్రారంభించగా ప్రస్తుత ప్రభుత్వం వాటి నిర్మాణాలను నిలిపివేసిందని స్థానికులు లోకేష్ దృష్టికి తెచ్చారు.

వీటిని పూర్తిచేయాలని అధికారులను పలుమార్లు కోరుతున్నప్పటికీ పట్టించుకోవడంలేదని తెలిపారు. చంద్రబాబునాయుడిపై కోపం ఉంటే వాటిని మీరు బీసీలపై చూపించడమేంటని లోకేష్ ప్రశ్నించారు. కమ్యూనిటీహాల్స్ నిర్మాణాలను ఆపివేయడం

(మిగతా 2లో)

ఏపీలో పాదయాత్రలపై డీజీపీ వివరణ

ఏపీలో ప్రస్తుతం టీడీపీ యువనేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర కొనసాగుతోంది. దీనికి అనుమతుల విషయంలో ప్రభుత్వం, పోలీసులు సహకరించడం లేదని టీడీపీ గతంలో విమర్శలు చేసింది. అలాగే జీవో నంబర్ 1 అమలు పేరుతో గతంలో చంద్రబాబు కుప్పం యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసుల తీరుపై రాష్ట్రంలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఇవాళ రాష్ట్ర డీజీపీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి పాదయాత్రలకు అనుమతులపై స్పష్టత ఇచ్చేశారు.

పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో పోలీసుల జిల్లా రివ్యూ మీటింగ్ కు హాజరైన డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి.. జీవో నంబర్ 1, పాదయాత్రలకు అనుమతుల వ్యవహారంపై స్పందించారు. జీవో నెంబర్ 1 బేస్ చేసుకుని ఎవ్వరినీ బ్యాన్ చేయడం లేదని డీజీపీ తెలిపారు. జీవో నెంబర్ 1 గురించి ఎవరూ ఆందోళన పడనవసరం లేదని ఆయన వెల్లడించారు. ఎక్కడా తామేమీ బ్లాక్ చేయడం లేదన్నారు. జీవో వచ్చిన తరువాత కూడా పొలిటికల్ పార్టీలు మీటింగులు అనుమతులు ఇచ్చామన్నారు.

అలాగే పాదయాత్రలపైనా డీజీపీ క్లారిటీ ఇచ్చారు. ఎవరైనా పాదయాత్ర చేయాలంటే జిల్లా హెడ్ క్వార్టర్స్ లో అనుమతి తీసుకోవాలని డీజీపీ సూచించారు.

(మిగతా 2లో)

అరసవల్లిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

శ్రీకాకుళం: కలియుగ ప్రత్యక్ష దైవం, అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి జయంతి సందర్భంగా నిర్వహించిన రథసప్తమి వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి నిజరూప దర్శనానికి జిల్లా నలుమూలల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. సూర్య జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ హరి జవహర్ లాల్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి, తొలిపూజలు ప్రారంభించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ, దేవాలయ అర్చకులు కమీషనరుకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేద మంత్రాలతో ఆశీర్వచనం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాశ్ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందజేసారు. ఈ సందర్భంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమీషనర్ మాట్లాడుతూ రథసప్తమి పర్వదినాన స్వామికి తొలి పూజలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం ఆనందం కలిగించిందని, స్వామి వారి దర్శనానికి ఆంధ్ర భక్తులే కాకుండా ఒడిషా, చత్తీస్ ఘడ్ తో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు పాల్గొనడం విశేషమన్నారు. జిల్లా కలెక్టర్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, వివిధ శాఖల సమన్వయంతో రథసప్తమి వేడుకలకు పక్కాగా ఏర్పాట్లు పూర్తి చేశారన్నారు. తద్వారా భక్తులు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, భక్తులు నిబంధనలు పాటిస్తూ దర్శనాలు చేసుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

స్వామి వారి నిజరూప దర్శనాన్ని దర్శించుకున్న ప్రజాప్రతినిధులు : రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు, శ్రీకాకుళం , విజయనగరం జిల్లా పరిషత్ ఛైర్మన్లు శ్రీమతి పిరియా విజయా సాయిరాజ్ , చిన్న శ్రీను , విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు దువ్వాడ

(మిగతా 2లో)

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
తేదీ:29 జనవరి 2023
ఉదయం 8గంటల నుండి.
వేదిక: సంస్కృత పాఠశాల
శాఖ వీధి, గూడ్స్ షెడ్ వద్ద , అనకాపల్లి, అనకాపల్లి జిల్లా.
అన్ని వయసుల వారికి తగిన
సుమారు 500మంది వధూవరుల వివరములు కలవు.
ఒక సారి రిజిస్ట్రేషన్ చేయండి
వివాహం కుదిరేవరకు సేవలు పొందండి.
ఆరేళ్ళలో 1200 పైగా వివాహాలు జరిగిన విజయవంతమైన వివాహ వేదిక
జనహిత మ్యాట్రిమొనీ
విశాఖపట్నం.
ఫోన్లు: అమలాపురం: 85558 06336 హరి.
విశాఖపట్నం: 9393949345,
కాకినాడ: 99494 13661 కె.బి. రామారావు &
7013128088. ఆర్‌విటి సత్యనారాయణ
విశాఖపట్నం ఆఫీస్
విశాలాక్షి: 7382962196
8054841293 కె.వి.శర్మ

(మొదటి పేజీ తరువాయిలు)

వైసీపీ టీడీపీ రెంటినీ ఓడించాలి : జీవీఎల్

ఉత్తరాంధ్ర అభివృద్ధి గురించి నేను నా స్థాయిలో ప్రయత్నిస్తాను అని జీవీఎల్ తెలియచేశారు. అరకు రోడ్డు అభివృద్ధి గురించి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకు వెళతానని, స్టీల్ ప్లాంటు సమస్యలు, ఉత్తరాంధ్రలో ఇబిసి రిజర్వేషన్లు, మత్స్యకారుల సమస్యలు వంటివి సభలో ప్రస్తావిస్తానని శ్రీ జీవీఎల్ తెలియచేశారు..

అన్ని పెండింగు పనులూ పూర్తయేలా తన వంతు కృషి చేస్తాను అని,స్థానిక అంశాలన్నీ తెలుసనీ,

రానున్న రెండు నెలల్లో రాష్ట్ర సమస్యలు, విశాఖ సమస్యలు అన్నీ కేంద్ర దృష్టికి తీసుకు వెళతానని జీవీఎల్ తెలియచేశారు..

వందే భారత్ విశాఖకు వరం..

వందేభారత్ విశాఖకు రావటం ఒక వరం. భవిష్యత్తులో మరిన్ని వందెభారత్ రైళ్లు వస్తాయి. విశాఖనుంచి తిరుపతి మీదుగా బెంగుళూరుకు ఒక వందేభారత్ కావాలని అడుగుతున్నాం. అని

జీవీఎల్ తెలియచేశారు.

ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర ,విజయానందరెడ్డి పాల్గొన్నారు.

భయం నా బయోడేటాలోనే లేదు: నారా లోకేష్

దుర్మార్గమన్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోనే పీటిని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.

బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై అందరూ మాట్లాడాలని ఆయన పిలుపునిచ్చారు. 10 శాతం రిజర్వేషన్లు కట్ చేయడంవల్ల బీసీలు స్థానిక సంస్థల్లో వేల సంఖ్యలో పదవులు కోల్పోయారన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఈ తరహా రాజకీయాలు ఏనాడూ జరగలేదని, పీటికి కారణం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టేవారికి వడ్డీతోపాటు చక్రవడ్డీ కలిపి చెల్తిస్తామని హెచ్చరించారు.

భయం నా బయోడేటాలోనే లేదు.. మర్డర్ కేసుతోపాటు అన్ని కేసులు నాపై పెట్టారు. ఏంపీకుతారో పీక్కోండంటూ సవాల్ విసిరారు. సామాజిక న్యాయం గురించి వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని, కానీ వారు చేసేదంతా సామాజిక అన్యాయమేనని అభివర్ణించారు. మొదటిగా మనలో చైతన్యం రావాలని, ప్రజలకు అవసరమైన పనులు చేసే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుంది. ఓట్ల కోసం రేపు వచ్చినప్పుడు నిలదీద్దామన్నారు.

ఏపీలో పాదయాత్రలపై డీజీపీ వివరణ

మరోవైపు రాష్ట్రంలో గంజాయి సాగు ఇరవై ఐదు ఏళ్ళ నుండి నడుస్తుందన్నారు. గతేడాది నుండి గంజాయి నాశనం చేస్తున్నామన్నారు. ఇతర రాష్ట్రాల్లో జరుగుతున్న గంజాయి సాగును అక్కడ వాళ్ళు ధ్వంసం చేయాలని డీజీపీ అయా రాష్ట్రాల్ని కోరారు. తమ వంతుగా గంజాయి సాగును అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు డీజీపీ పేర్కొన్నారు.

అరసవల్లిలో ఘనంగా రథసప్తమి వేడుకలు

శ్రీనివాసరావు, పాలవలస విక్రాంత్, రాజాం శాసనసభ్యులు కంబాల జోగులు, బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొండు సీతారామ్ దంపతులు,స్వామి వారిని దర్శించుకున్నారు.

స్వామి వారిని దర్శించుకున్న అధికారులు : ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఫర్ హోమ్, డి.ఐ.జి విజయకుమార్, విశాఖ రేంజ్ డి.ఐ.జి ఎస్.హరికృష్ణ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్. సన్యాసినాయుడు, జిల్లా కలెక్టర్ త్రికేశ్ లాతకర్, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జి.ఆర్.రాధిక, జిల్లా రెవిన్యూ అధికారి యం.రాజేశ్వరి, రెవిన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి దంపతులు, ఇతర అధికారులు తదితరులు స్వామి వారిని దర్శించుకున్నారు.

స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి

రథసప్తమి సందర్భంగా అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. తొలుత దేవాలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామి వారికి పట్టువస్త్రాలను మంత్రి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అనివెట్టి మండపంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.హరి సూర్యప్రకాశ్ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను మంత్రికి అందజేసారు.

హైకోర్టు న్యాయమూర్తి తర్లాడ రాజశేఖరం, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా స్వామి వారిని దర్శించుకోగా, వారికి ఆలయ కార్యనిర్వహణాధికారి స్వామి వారి చిత్రపటాన్ని అందజేసారు.

రథసప్తమి రోజు కలియుగ ప్రత్యక్ష దైవాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉంది

అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి వారి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న రథసప్తమి రోజున కలియుగ ప్రత్యక్ష దైవాన్ని దర్శించు కోవడం ఆనందంగా ఉందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖామాత్యులు డా. సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. శనివారం ఉదయం కుటుంబ సభ్యులతో కలసి ఆయన స్వామివారిని దర్శించు కున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రథసప్తమి వేడుకలు శుక్రవారం అర్ధరాత్రి నుంచి ఘనంగా ప్రారంభమయ్యాయన్నారు. నేడు సూర్య భగవానుడు భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారన్నారు. రథసప్తమి రోజు కలియుగ ప్రత్యక్ష దైవాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు కమ్మల పండుగగా కొనసాగుతున్నాయని కొనియాడారు. స్వామి వారి నిజరూప దర్శనం కోసం భక్తులు భారీ సంఖ్యలో చేరుకుంటున్నారని, రథసప్తమి రోజున స్వామి వారిని దర్శించుకుంటే సకల పాపాలు హరించి, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం అని వివరించారు. అన్ని శాఖలు సమన్వయంతో చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో జీవించాలని స్వామి వారిని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు.

త్రిపురలో 48 మందితో బీజేపీ తొలి జాబితా-మాజీ సీఎం విప్లవ్‌కు షాక్

త్రిపురలో వచ్చే నెల 16న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే పొత్తులపై అన్ని పార్టీలు దృష్టిసారించి ముమ్మర చర్చలు జరుపుతున్నాయి. అదేసమయంలో గత ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగి గెలిచిన బీజేపీ ఈసారి కూడా పొత్తులు కుదరకపోవడంతో ఒంటరి పోరుకు సిద్ధమైంది. దీంతో 48 మంది అభ్యర్థులతో బీజేపీ ఇవాళ తన తొలి జాబితాను విడుదల చేసింది. మరో 12 మంది అభ్యర్థుల్ని రెండో జాబితాలో ఖరారు చేయబోతోంది.

ఇవాళ విడుదల చేసిన బీజేపీ త్రిపుర అసెంబ్లీ ఎన్నికల తొలిజాబితాలో 48 మంది అభ్యర్థులకు చోటు దక్కింది. ఇందులో ఇద్దరు ముస్లింలకు కూడా బీజేపీ చోటు కల్పించింది. అలాగే మాజీ సీఎం విప్లవ్ కుమార్ దేవ్ కు ఈ జాబితాలో బీజేపీ చోటు కల్పించలేదు. గతంలో అర్థాంతరంగా ఆయన్ను సీఎంగా తప్పించిన బీజేపీ... ఈసారి ఎన్నికల్లో ఆయనకు టికెట్ ఇవ్వకపోతే భారీ షాక్ కానుంది. మరోవైపు కేంద్రమంత్రి ప్రతిమా భౌమిక్ కు ఈసారి ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు.

బీజేపీ తొలి జాబితాలో 21 మంది పాత వారికే టికెట్లు కేటాయించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ భట్టాచార్జీ గతసారి మాజీ సీఎం విప్లవ్ దేవ్ గెలిచిన బనమాలిపూర్ నుంచి పోటీ చేయనున్నారు. రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు విప్లవ్ దేవ్ దానిని వదులుకుని ఎంపీ అయినప్పటి నుంచి ఆ స్థానం ఖాళీగా ఉంది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి ప్రతిమా భూమిక్ ధన్‌పూర్ నుండి పోటీ చేయబోతున్నారు. ఆమె గతంలో సిపిఐ(ఎం) కు చెందిన మాజీ సిఎం మాణిక్ సర్కార్‌పై పోటీ చేసి ఓడిపోయారు.

వారాంతపు సెలవులు అమలు చేయాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): కార్మిక చట్టం ప్రకారం తమకు వారాంతపు సెలవులు అమలు చేయాలని కాకినాడ నగర పాలక సంస్థ క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) డ్రైవర్స్ కోరుతున్నారు.

శనివారం ఉదయం జగన్నాథపురం వాహనాల యార్డ్ లో క్లాప్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ఎం. శివ శంకర్ అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం జరిగింది.

ఈ సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ కార్మిక చట్టం ప్రకారం క్లాప్ డ్రైవర్స్ కు వారాంపపు సెలవులు ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. అలాగే కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు ఇచ్చిన హామీ ప్రకారం డ్రైవర్లకు గుర్తింపు కార్డులు, ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. అదే విధంగా పి.ఎఫ్., ఈ.ఎస్.ఐ. చెల్లింపు క్రమం తప్పకుండా చేయాలన్నారు. క్లాప్ డ్రైవర్స్ సమస్యలపై నగర పాలక సంస్థ అధికారులు సానుకూలంగా స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ముందుగా ప్రజాప్రతినిధులు, అధికారులకు వినతిపత్రాలు ఇవ్వాలని జనరల్ బాడీ సమావేశం లో తీర్మానించారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు ఎం. శివ శంకర్, ఎస్.అబి, టి. గంగాధర్, టి. శ్రీనివాస్, ఎస్. గంగాధర్, టి. మూరిబాబు, కె. రాము, సిహెచ్. నాని, విక్టర్, ఇస్మాయిల్, టి. వెంకటేష్, ఎస్. సూరిబాబు తదితరులు పాల్గొన్నారు...

వైసీపీకి నియోజకవర్గాన్ని రాసిస్తున్న టీడీపీ సీనియర్ నేత!



వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడం కోసం వైసీపీ, తెలుగుదేశం పార్టీ.. రెండూ హెూరాహెూరీగా తలపడుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు తన సహజశైలికి భిన్నంగా ముందుగానే అభ్యర్థులను ఖరారు చేసుకుంటూ వస్తున్నారు. మరికొన్ని నియోజకవర్గాలను పెండింగ్ లో పెడుతున్నారు. అలా పెండింగ్ లో పెట్టిన నియోజకవర్గాల్లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తుని కూడా ఒకటి.

టీడీపీకి కంచుకోట లాంటిది 2009 ఎన్నికలకు ముందు వరకు యనమల రామకృష్ణుడు కుటుంబానికి తుని కంచుకోట లాంటిది. 1983 నుంచి 2004 వరకు వరుసగా ఆరుసార్లు గెలుపొంది పట్టు నంపాదించారు. కానీ 2009 ఎన్నికల్లో ఓటమిపాలవడంతో చంద్రబాబునాయుడు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. 2014 ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు తమ్ముడు యనమల కృష్ణుడు పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2019 ఎన్నికల్లో కూడా మరోసారి పరాజయం పాలయ్యారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున వరుసగా రెండుసార్లు దాడిశెట్టి రాజా గెలుపొంది మంత్రి పదవిని చేపట్టారు.

టికెట్ కోసం పోటీపడుతున్న అన్నదమ్ములు వరుసగా రెండుసార్లు, మూడుసార్లు ఎన్నికల్లో ఓటమిపాలైన అభ్యర్థులకు సీటివ్వకూడదనే నిర్ణయాన్ని టీడీపీ అధిష్టానం తీసుకుంది. ఈ నిర్ణయంలో భాగంగా యనమల కృష్ణుడికి ఎటువంటి హామీ దక్కలేదు. అంతేకాకుండా సీటు కోసం అన్నదమ్ముల మధ్య పోరు నడుస్తోంది. ఈ ప్రభావం నియోజకవర్గంపై పడటంతో గెలుపు అవకాశాల కోసం తెలుగుదేశం పార్టీ చెమటోడ్చాల్సి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే యనమల వచ్చే ఎన్నికల్లో తన కుమార్తెను తుని నుంచి పోటీకి దింపాలని ప్రయత్నాలు ప్రారంభించారు. తనకే కేటాయించాలని కృష్ణుడు పట్టుబడుతున్నారు.

ప్రస్తుతం వస్తున్న సర్వేలన్నీ దాడిశెట్టి రాజా గెలుపొందడానికే అవకాశం ఉందని తేల్చిచెబుతుండటంతో ఇక్కడ బలమైన అభ్యర్థిని నిలబెట్టడానికి టీడీపీ ప్రయత్నిస్తోంది. కొందరు నేతల పేర్లు అధినేత చంద్రబాబు దృష్టిలో ఉన్నాయి. అంతేకాకుండా స్థానికంగా ఉన్న నేతలంతా యనమల కుటుంబానికి టికెట్ ఇవ్వొద్దని అధిష్టానం వద్ద పట్టుబడుతున్నారు. కాపు సామాజికవర్గానికి చెందినవారికి టికెట్ కేటాయించాలని కోరుతున్నారు. మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు సైతం ఇటీవలే చంద్రబాబును కలిశారు. దీంతో ఆయనకు సీటివ్వడం ఖాయమంటూ ప్రచారం జరుగుతోంది. అయితే సీనియర్లను కాదని చంద్రబాబు ధైర్యంగా అడుగు ముందుకేస్తారా? లేదా? అనేది తెలియాలంటే సీట్లు కేటాయింపు పూర్తయ్యేవరకు వేచిచూడక తప్పదు.

అక్కడి నుంచి గెలిస్తే మంత్రి పదవి ఖాయం?

వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేందుకు వైసీపీ, తెలుగుదేశం హెూరాహెూరీగా పోరాడుతున్నాయి. ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం ఉన్నప్పటికీ వ్యూహాలకు ఇప్పటి నుంచే పదును పెడుతున్నాయి. ఇరు పార్టీల్లోని కీలక నేతలు ఎక్కడినుంచైతే సులువుగా విజయం సాధిస్తామా? అంటూ నియోజకవర్గాల వేటలో మునిగిపోయారు. తమకు సీటు వస్తుందా? రాదా? అన్న అనుమానం ఉన్నవారు మాత్రం సైలెంటయ్యారు.

భీమిలీ నుంచి విజయం సాధిస్తే.. విశాఖపట్నంలోని భీమిలీ నియోజకవర్గం నుంచి విజయం సాధిస్తే మంత్రి పదవి ఖాయం అనే నమ్మకం రాజకీయ వర్గాల్లో రోజురోజుకు పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేసేందుకు ఇరుపార్టీల్లోను పలువురు అభ్యర్థులు పోటీపడుతున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ తరపున గంటా శ్రీనివాసరావు, వైసీపీ తరపున మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పోటీదారులుగా ఉన్నారు. వచ్చే ఎన్నికలకు భీమిలీ నుంచి ముత్తంశెట్టి శ్రీనివాసరావుకు సీటు వస్తుందా? రాదా? అనే మీమాంస వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉంది. కానీ సీటు తనకే కచ్చితంగా ఇస్తారని, విజయం సాధిస్తానని, మరోసారి మంత్రినవుతానంటూ తన అనుయాయులకు ఆయన చెబుతున్నారు.

గత ఎన్నికలకు ముందు పార్టీ మారిన అవంతి గంటా శ్రీనివాసరావు గత ఎన్నికల్లో విశాఖ ఉత్తరం నియోజకవర్గం నుంచి గెలుపొందారు. వైసీపీ అధికారంలోకి రావడంతో సైలెంటయ్యారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి మారతారనే ప్రచారాన్ని నిజం చేస్తూ వైసీపీలోకి వెళ్లడానికి ప్రయత్నించగా అవంతి శ్రీనివాస్ రానివ్వకుండా నిలవరించారు. ఒకప్పుడు పీరిద్దరూ మిత్రులు కావడం విశేషం. 2019 ఎన్నికలకు ముందు అవంతి శ్రీనివాస్ వైసీపీలో చేరి భీమిలీ టికెట్ దక్కించుకున్నారు. పోటీచేసిన ప్రతిసారీ నియోజకవర్గాన్ని మార్చే గంటా శ్రీనివాసరావు ఈసారి భీమిలీ నుంచి పోటీచేయాలనే దృక్పథంతో ఉన్నారు. ఇటీవలే నారా లోకేష్ ను కలిసిన గంటా తాను టీడీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేసినట్టు తెలుస్తోంది.

భీమిలీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి గట్టి పట్టుంది. అలాగే గత ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించింది. దీంతో రాబోయే ఎన్నిక హెూరాహెూరీగా జరగబోతోందని స్పష్టమవుతోంది. అందులోను గంటా శ్రీనివాసరావు భీమిలీలో తనకు అనుచరవర్గం ఎక్కువ ఉండటం, నియోజకవర్గంపై గట్టి పట్టుండటంతో వచ్చే ఎన్నికల్లో టీడీపీ తరపున బరిలోకి దిగడానికే సన్నాహాలు చేసుకుంటున్నారు. ఒకప్పటి మిత్రులైన గంటా, అవంతి మధ్య ఇక్కడ పోరు కూడా భీకరంగా సాగే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

పంచాంగం

ఆదివారం 29-01-2023
శుభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం శిశిర రుతువు
పుష్య మాసం

తిథి : శు. అష్టమి మ. 02.04
నక్షత్రం : భరణి రా. 12.48
వర్జ్యం : ఉ. 10.13 ల 11.49 వ

సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.

సెల్ : 9440537607

రామనారాయణంలో రథసప్తమి వేడుకలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో రథసప్తమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఉదయం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని సూర్యనారాయణమూర్తికి దేవాలయం అర్చకుల చాణక్య, శ్రీహర్షల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవంలో ఎన్ఎస్ఎస్ ట్రస్ట్ సభ్యులు, నారాయణం శ్రీనివాస్, సీరజవల్లి దంపతులు, వేదపాఠశాల ఉపాధ్యాయులు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మొఘల్ గార్డెన్స్ ఇక పై 'అమృత్ ఉద్యాన్': 31 నుంచి ప్రజలకు అనుమతి

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 'అమృత్ మహోత్సవ్' థీమ్‌కు అనుగుణంగా.. కేంద్ర ప్రభుత్వం శనివారం నాడు రాష్ట్రపతి భవన్‌లోని ఐకానిక్ మొఘల్ గార్డెన్స్ పేరు మార్చింది.

15 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి, రాష్ట్రపతి భవన్‌కు ఆత్మగా చిత్రీకరించబడే మొఘల్ గార్డెన్స్ పేరును 'అమృత్ ఉద్యాన్'గా మార్చింది. దీంతో ఈ గార్డెన్స్ ఇక అమృత్ ఉద్యాన్'గా పిలవబడుతుంది.

భారత రాష్ట్రపతి డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ నవికా గుప్తా మీడియాతో మాట్లాడుతూ.. మొఘల్ గార్డెన్స్ పేరు మార్చడాన్ని ధృవీకరించారు. "రాష్ట్రపతి భవన్‌లోని ఉద్యానవనాలు ఇప్పుడు సమిష్టిగా అమృత్ ఉద్యాన్‌గా పిలువబడతాయి" అని పేర్కొన్నారు.

జనవరి 29, ఆదివారం నాడు అమృత్ ఉద్యాన్‌ను భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభిస్తారని డిప్యూటీ ప్రెస్ సెక్రటరీ తెలియజేశారు. "జనవరి 31 నుంచి మార్చి 31 వరకు రెండు నెలల పాటు ఈ ఉద్యానవనాలు సాధారణ ప్రజల కోసం తెరిచి ఉంటాయి. ప్రతి ఒక్కరు ప్రత్యేక కేటగిరీల కోసం అంకితం చేయబడతారు. ఇందులో మహిళలు, ఇతర వికలాంగులు ఉన్నారు అని చెప్పారు.

మొఘల్ గార్డెన్స్ సాధారణంగా ప్రతి సంవత్సరం ఒక నెల ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంచుతారు. సందర్శకులు దీర్ఘచతురస్రాకార, పొడవైన, వృత్తాకార ఉద్యానవనాలు, హెర్బల్ గార్డెన్, మ్యూజికల్ గార్డెన్, స్పిరిచ్యువల్ గార్డెన్‌లను సందర్శించవచ్చు.

విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

విశాఖ సమాచారమ్

ఆదివారం 29-01-2023

ఆదిత్య హృదయం: అర్థములతో

ఆదిత్య హృదయాన్ని ప్రతీరోజు ఉదయాన్నే మూడుసార్లు చొప్పున పఠించేవారికి ధైర్యం, జ్ఞానం లాంటి దైవగుణాలు పెరుగుతాయి! శత్రువులు కూడా మిత్రులు అవుతారు. కఠిన సమస్యలు తొలగిపోతాయి! చింతలు చికాకులు పోయి,దైవభక్తి పెరుగుతుంది! ఇతరుల మీద ద్వేషం, అసూయ, గిట్టనితనం, మాత్సర్యం లాంటి అవగుణాలు పోయి, మనస్సు ఎప్పుడూ ఈశ్వరుడిపై లగ్నం అవుతుంది. అన్నిటికీ మించి సూర్యభగవానుడు ఆరోగ్యప్రదాత!

అసలు ఆదిత్యహృదయం వల్ల లాభాలు ఇంతా అంతా అని చెప్పడం కానిపని! ఆదిత్యహృదయం అంటేనే అక్షయపాత్ర!

శ్రీరాముల వారు ఈ ఆదిత్య హృదయం పఠించిన తర్వాతే రావణాసురుడిపై యుద్ధానికి వెళ్ళి విజయం సాధించారని క్రమప్రామాయణం చెబుతున్నది.

ప్రత్యక్ష భగవానుడైన సూర్య భగవానుని ప్రార్థిస్తే ఆయురారోగ్యాలు, తలపెట్టే కార్యక్రమాలలో విజయం సిద్ధిస్తుంది.

ఆదిత్య హృదయాన్ని శ్రద్ధగా పఠిస్తే అనారోగ్యం దూరం అవుతుంది. ముఖవర్చస్సు మెరుగవుతుంది.

ఆదిత్య హృదయం లోని శ్లోకాలు వాటి అర్థములు.

1. తతో యుద్ధ పరిశ్రాంతం సమరే చింతయా స్థితం
రావణం చాగ్రతో దృష్ట్వా యుద్ధాయ సముపస్థితం

అర్థము: యుద్ధము చేసి చేసి మిక్కిలి అలసియున్న శ్రీరాముడు సమరరంగమున చింతా క్రాంతుడైయుండెను. మిమ్మట రావణుడు యుద్ధసన్నద్ధుడై ఆ స్వామి యెదుట నిలిచి యుండెను.

2. దైవతైశ్చ సమాగమ్య ద్రష్టుమభ్యాగతో రణం
ఉపగమ్యాబ్రవీద్రామం అగస్త్యో భగవానృషిః

అర్థము: యుద్ధమును చూచుటకై దేవతలతో కూడి అచ్చటికి విచ్చేసిన పూజ్యుడైన అగస్త్య మహర్షి శ్రీరాముని సమీపించి, ఆ ప్రభువుతో ఇట్లు పల్కెను.

3. అగస్త్య ఉవాచ:
రామరామహాబాహో శృణు గుహ్యం సనాతనం
యేన సర్వానరీన్ వత్స సమరే విజయిష్యసి

అర్థము : ఓరామా! మహాబాహో! నాయనా! సనాతనము మిగుల గోప్యము ఐన ఈ స్తోత్రమును గూర్చి తెలిపెదను వినుము. దీనిని జపించినచో సమరమున నీవు శత్రువులపై విజయము సాధించగలవు.

4. ఆదిత్యహృదయం పుణ్యం సర్వశత్రువినాశనం
జయావహం జపేన్నిత్యం అక్షయం పరమం శివం

అర్థము : ఈ ఆదిత్యహృదయ అను స్తోత్రము పరమ పవిత్రమైనది. సమస్త శత్రువులను నశింపజేయునది. నిత్యము దీనిని జపించినచో సర్వత్ర జయము లభించుట తథ్యము. ఇది నత్యములయను అక్షయముగ ప్రసాదించునది.

5. సర్వమంగళమాంగళ్యం సర్వపాపప్రణాశనం
చింతాశోకప్రశమనం ఆయుర్వర్ధన ముత్తమం

అర్థము : ఇది పరమపావనమైనది. సకల శ్రేయస్సులను సమకూర్చి సమస్త పాపములను నశింపజేయును అధివ్యాధులను తొలగించి ఆయుస్సును వృద్ధిపరుచును. సర్వ జపములలో శ్రేష్ఠమైనది. కావున దీనిని జపించుట ఎంతేని అవశ్యము.

6. రశ్మిమంతం సముద్యంతం దేవాసుర నమస్కృతం
పూజయస్వవివస్వంతం భాస్కరం భువనేశ్వరం

అర్థము : అనంతమైన బంగారుకిరణములతో శోభిల్లుచు, జాతికి జాగృతి కూర్చును. దేవానురులు ఈయనకు ప్రణమిల్లుదురు. మిక్కిలి తేజస్సుగలవాడు, సమస్త భువనములన నియంత్రించువాడు, లోకములకు వెలుగునిచ్చు అదిత్యుని పూజింపుము.

7. సర్వ దేవాత్మకో హ్యేష తేజస్వీ రశ్మిభావనః
ఏష దేవాసురగణాన్ లోకాన్ పాతి గభస్తిభిః

అర్థము : ఇతడు సమస్త దేవతలకు ఆత్మయైనవాడు. తేజో రాశి. తన కిరణములచే లోకమునకు శక్తిని, స్ఫూర్తిని ప్రసాదించువాడు. దేవానుర గణములతో గూడి సమస్త లోకములను తన కిరణములచే రక్షించుచుండువాడు.

8. ఏష బ్రహ్మ చ విష్ణుశ్చ శివః స్కందః ప్రజాపతిః
మహేంద్రో ధనదః కాలో యమస్సోమో హ్యపాంపతిః

అర్థము : బ్రహ్మ, విష్ణువు, శివుడు, కుమారస్వామి, ప్రజాపతి, దేవేంద్రుడు, కుబేరుడు, కాలస్వరూపుడు, యముడు, చంద్రుడు, వరుణుడు

9. పితరో వసవః సాధ్యాః అశ్వినౌ మరుతో మనుః
వాయుః వహ్నిః ప్రజాప్రాణా ఋతుః కర్తా ప్రభాకరః

అర్థము : పితృదేవతలు, వసువులు, సాధ్యులు, అశ్వినీదేవతలు, మరుత్తులు, మనువు, వాయువు, అగ్ని, ప్రజలు మొదలగువారి స్వరూపములు అన్నిము ఇతనివే. పదుతువులకు కారకుడు ఈ ప్రభాకరుడే.

10. ఆదిత్య సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్
సువర్ణసదృశో భానుః హిరణ్యరేతా దివాకరః

అర్థము : అదిత్యుడు జగత్సృష్టికి కారకుడు. జనులు తమవిధులు నిర్వర్తించుటకు ప్రేరణయిచ్చును. లోకోపకారం కొరకు ఆకాశమున సంచరించి వర్షములద్వారా జగత్తును పోషించి తన కిరణములను ప్రకాశింపజేయును. బంగారు వన్నెతో తేజరిల్లుచు అద్భుతముగా ప్రకాశించువాడు. బ్రహ్మాండములు ఉత్పత్తికి బీజమైనవాడు. చీకట్లను తొలగించుచు దినాసమయమున ప్రాణులను కార్యసమగ్రులను గావించువాడు.

11. హరిదశ్వస్సహస్రార్చిః సప్తసప్తిర్మరీచిమాన్
తిమిరోన్మథనః శంభుస్త్వష్టా మార్తండక అంశుమాన్

అర్థము : శ్యామవర్ణముగల రథాశ్వములు గలవాడు. అనం ఖ్యాకములైన కిరణములు గలవాడు. సప్త అను పేరుగల రథాశ్వములగలవాడు. రథమునకు ఏడు గుఱ్ఱములుగలవాడు.

అత్యంత వైభవంగా గౌరీపరమేశ్వరుల మహోత్సవం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శ్రీ గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది . తెల్లవారుజామున అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి కుంకుమ పూజలు నిర్వహించారు. వేకువ జాము నుండి గవరపాలెం ప్రాంత మహిళా భక్తులు అలయానికి తరలివచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ, గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారికి సాదర స్వాగతం పలికి పూజలు చేయించి అమ్మవారి జ్ఞాపికలను అందజేశారు. శ్రీ గౌరీ పరమేశ్వరుల రథాన్ని మాజీ మంత్రి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాడి వీరభద్రరావు, ప్రారంభించారు .మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వైసీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు. ఎన్టీఆర్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీరామ్ మూర్తి, ఎంఇనివాసరావు, పాలమరాశెట్టి మురళీకృష్ణ, మళ్ల బుల్లిబాబు శ్రీ నూకంబిక దేవస్థానం తరపున వైసీపీ యువ నాయకులు దాడి జైపీర్, ఈవో చంద్రశేఖర్ అమ్మవారికి పట్టు వస్త్రాలు సారి సమర్పించారు.వీరిని ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష అప్పారావు నాయుడు ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహూకరించారు.. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే కళాకారుల ప్రదర్శించిన నేలవేషాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు,కోశాధికారి కొణతాల నూకమహాలక్ష్మినాయ్య, కొణతాల మురళీకృష్ణ, పివి రమణ, కొణతాల కృష్ణంరాజు, ఆలయప్రతినిధులు కోరుబిల్లి సత్యనారాయణ,పెంటకోట సన్యాశినాయ్యు. మద్దాల ఓంశివ,కర్రి రుద్రినాయ్యు, పాలిమేర అచ్చియ్యనాయుడు, మద్దాల చిరంజీవి,పాలిమేర రవి, ఎమ్. ఎల్వీ ప్రసాద్, పెంటకోట తౌడుబాబు,గందేపల్లి మురళీ,ఆదారి శోభన్ తదితరులు పాల్గొన్నారు. రాత్రి జరిగే జాతరలో రాష్ట్రంలో పేరొందిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉత్సవ కమిటీ తెలిపింది.

లోటస్ పాండ్ లో వైఎస్ విజయమ్మతో అవినాశ్ రెడ్డి భేటీ

వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణకు ముందు వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి ఆసక్తికర పరిణామాలకు దారి తీశారు. సీబీఐ విచారణ కోసం హైదరాబాద్ చేరుకున్న అవినాశ్ రెడ్డి సీబీఐ విచారణకు వెళ్తూ హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో వైఎస్ విజయమ్మతో భేటీ కావడం హాట్ టాపిక్ గా మారింది. సీబీఐ విచారణకు ముందు లోటస్ పాండ్ లో విజయమ్మను కలిసి అవినాష్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. కాగా వైఎస్ వివేకాకు విజయమ్మ స్వయానా వదిన. వైఎస్ వివేకా హత్య జరిగినప్పుడు అమె రోదించారు. అంతే కాకుండా నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు.కాగా విజయమ్మ ఆశీస్సులు తీసుకోవడానికే అవినాష్ రెడ్డి లోటస్ పాండ్ కు వచ్చినట్లు చెబుతున్నారు. జనవరి 28న మధ్యాహ్నం 3 గంటలకు కోఠిలోని సీబీఐ కార్యాలయానికి వెళ్లి అధికారుల విచారణకు హాజరయ్యారు. వైఎస్ వివేక హత్య కేసులో వైసీపీ ఎంపీ అవినాశ్ రెడ్డి పాత్ర ఉందనే ఆరోపణలు ఉన్నాయి. స్వయానా వివేకా కుమార్తె సునీత.. అవినాష్ రెడ్డి పాత్రపై అనుమానాలు వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో అవినాశ్ రెడ్డి స్టేట్ మెంట్ ను సీబీఐ అధికారులు రికార్డు చేయనున్నారు. ఇప్పటికే వివేకా హత్య కేసులో పలువురి స్టేట్ మెంట్ అధికారులు తీసుకున్న సంగతి తెలిసిందే. కాగా ఈ నెల 24నే అవినాశ్ రెడ్డిని విచారణకు రావాలని సీబీఐ అధికారులు నోటీసు జారీ చేసినా ఆయన వెళ్లలేదు. తనకు ఐదు రోజులు సమయం కావాలని అడిగారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటం వల్ల తాను విచారణకు హాజరు కాలేనని తెలిపారు. ఈ నేపథ్యంలో సీబీఐ జనవరి 28న విచారణకు రావాలని ఆయనకు నోటీసులు జారీ చేసింది. కాగా వివేకా హత్య కేసులో తన ప్రతిష్టను దెబ్బతీస్తు కొన్ని మీడియా సంస్థలు కథనాలు ప్రచురిస్తున్నాయని అవినాశ్ రెడ్డి ఇప్పటికే ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో విచారణ పారదర్శకంగా జరగాలని కోరుకుంటున్నానన్నారు. తన స్టేట్ మెంట్ రికార్డు చేయడానికి గానూ ఆడియో వీడియోలకు అనుమతి ఇవ్వాలని కోరారు. తనతోపాటు తన న్యాయవాదిని కూడా అనుమతించాలన్నారు. మరో సీబీఐ స్పెషల్ కోర్టు విచారణను వేగవంతం చేసింది. వైఎస్ వివేక హత్య కేసులో ఐదుగురు నిందితులకు సమన్లు జారీ చేసింది.. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఎర్ర గంగిరెడ్డి వై.సునీల్ యాదవ్ జి.ఉమాశంకర్ రెడ్డి షేక్ దస్తగిరి డి.శివశంకర్ రెడ్డికి సీబీఐ కోర్టు నోటీసులు ఇచ్చింది. ఫిబ్రవరి 10వ తేదీన విచారణకు హాజరు కావాలని నిందితులను ఆదేశించింది.

జనవరి 30న ఉక్కు ప్రజా గర్జన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ చేస్తామని మోడీ ప్రకటించి జనవరి 27నాటికి రెండేళ్ళు పూర్తి అయింది. ఈ రెండు సంవత్సరాల నుండి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలు కొనసాగుతున్నాయి. అయినా మోడీ ప్రభుత్వం స్టీల్‌ప్లాంట్‌ను "అమ్మేస్తాం లేదా మూసేస్తామని" ప్రకటిస్తుంది. మోడీ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా 2023 జనవరి 30వ తేదీన (సోమవారం) సాయంత్రం 3గం?లకు ఉక్కునగరం సెక్టార్ %--%5లో గ్రౌండ్స్‌లో "ఉక్కు ప్రజా గర్జన" భారీ సభ జరుగుతుంది.

ఈ సభకు కార్మికవర్గం, ప్రజానీకం పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతూ... ఈ రోజు జగదాంబ సెజటియు ఆఫీస్‌లో అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఉక్కు ప్రజా గర్జన పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది.

జెఎసి నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలు అన్నింటినీ కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతుందన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని 32మంది ప్రాణ త్రాగాలతో సాధించుకున్న స్టీల్‌ప్లాంట్‌ను కార్పొరేట్ కంపెనీలకు ధారాదత్తం చేసేందుకు మోడీ ప్రభుత్వం పూనుకుంది. దీనికి వ్యతిరేకంగా గత రెండు సంవత్సరాల నుండి పెద్ద ఎత్తున సభలు, మానవహారాలు, సమ్మెలు, రాష్ట్ర బంద్‌లు నిర్వహించిన ప్రభుత్వం నిర్ణయాల్లో మార్పు రాలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఏకగ్రీవంగా స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేసిన కేంద్రం ప్రభుత్వం వైఖరిలో మార్పురాలేదు. గత రెండేళ్ళ నుండి కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు తమ శక్తి మేరకు పోరాడుతున్నాయన్నారు. ఇప్పుడు "ఉక్కు ప్రజా గర్జన"కు రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులందరిని ఈ సభకు ఆహ్వానించామన్నారు. రాజకీయాలను ప్రక్కన పెట్టి విశాఖ

ఉక్కును కాపాడుకునేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ రక్షణ కొరకు జరుగుతున్న పోరాటంలో పాల్గొనని వారు చరిత్ర హీనులుగా, దేశద్రోహులుగా మిగులుపోతారని అఖిలపక్ష, కార్మిక ప్రజా సంఘాల నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్మిక,ప్రజా సంఘాల జెఎసి ఛైర్మన్ ఎం.జగ్గునాయుడు, సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్‌కె.వి. కుమార్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు మంత్రి రాజశేఖర్, ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎం. మన్మధరావు, వైఎస్ఆర్‌టియుసి జిల్లా అధ్యక్షులు వై.మస్తానప్ప, హెచ్ఎంఎస్ జిల్లా నాయకులు దొమ్మేటి అప్పారావు, సిఎఫ్‌టియుఐ జాతీయ అధ్యక్షులు కనకరావు, ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు గండి నాయినబాబు, ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సత్యవతి గారు తదితరులు పాల్గొన్నారు.

తొందరగా సిఎంఆర్ రైస్ అన్ లోడ్ చేయాలి

శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యం కొనుగోళ్లలో సిఎంఆర్ రైస్ ను తొందరగా అన్ లోడ్ చేయాలని సంయుక్త కలెక్టర్ ఎం.నవీన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం ఎచ్చెర్ల మండలం అల్లినగరంలోని ఎఫ్.సి.ఐ గౌడౌన్ మరియు అమదాలవలసలోని ఎ.ఎం.సిని సంయుక్త కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆకస్మిక తనిఖీ చేసారు. తొలుత అల్లినగరంలోని ఎఫ్.సి.ఐ గౌడౌనును సందర్శించి అక్కడ సిబ్బందితో మాట్లాడుతూ సిఎంఆర్ రైస్ అన్ లోడింగ్ ను వేగవంతం చేయాలని, ఇందుకు సంబంధించి సాంకేతిక సిబ్బందిని మరింత పెంచాలని సూచించారు. అనంతరం అమదాలవలసలోని ఎ.ఎం.సిని ఆకస్మిక తనిఖీ చేస్తూ ఎ.ఎం.సికి 16 స్టేగుల వరకు పెర్మిషను మాత్రమే ఉన్నందున, ఇది నిండినట్లయితే ఎ.ఎం.సి బఫర్ గౌడౌనుకు తరలించాలని పౌర సరఫరాల సంస్థ సిబ్బందిని జెసి ఆదేశించారు. బఫర్ గౌడౌనులో 46 స్టేగుల వరకు అవకాశం ఉంటుందని, దానివలన సిఎంఆర్ రైస్ ఎప్పటికపుడు తెలివరీ అవుతుందని వివరించారు. దీంతో రైతులకు సకాలంలో రశీదులను అందించేందుకు ఏలుకలుగుతుందని, అలాగే బ్యాంకు గ్యారంటీ కూడా పెరుగుతుందని జెసి ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ ఆకస్మిక పర్యటనలో జిల్లా సరఫరాల అధికారి డి. వెంకటరమణ, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ పి.జయంతి ఎఫ్ సి.ఐ, ఎ.ఎం.సి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రిలో థైరాయిడ్ కంటి వ్యాధికి చికిత్స

అరిలోవ, (విశాఖ సమాచారమ్): థైరాయిడ్ కంటి వ్యాధి శారీరికంగా రుగ్మతతో బాధపడుతున్న వారికి రాగల ఒక ఆటో ఇమ్యూన్ కంటి సమస్య థైరాడ్ సాధారణ స్థాయిలో ఉన్న వారికి కూడా ఈ సమస్య ఉండవచ్చు కళ్ళు పొడిబారడం నీరు కారడం నుంచి ఉన్న వాపు కళ్ళను మూయలేకపోవడం కంటి కదలికల లో పరిమితి ద్వంద దృష్టి చూపు కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యల లక్షణాలు ఉంటాయి. ఈ సమస్య పగటిపూట ఎక్కువగా ఉంటాయి. తరచుగా రోజులు వారాలు పాటు హెచ్ తగ్గులు ఉంటాయి థైరాయిడ్ కంటి వ్యాధికి క్రియాత్మక, క్రియ రహిత దిశ ఉంటుంది క్రియాత్మ దిశకు వైద్య చికిత్స అవసరం క్రియ రహిత దశలో చికిత్స సాధారణ రూపాన్ని పునరుద్ధిస్తుంది. చాలా నీరసంగా ఉంటుంది. అందుకని ఈ సమస్య పట్ల ప్రజలు జాగ్రత్త లో ఉండటం చాలా ముఖ్యమని థైరాయిడ్ రుగ్మత ఉన్నవారు కంటి సంబంధిత సమస్యలు తోసిపుచ్చుకోవడానికి క్రమబద్ధంగా తమ కళ్ళకు పరీక్ష చేయించుకోవాలని ఆళ్ళంలో స్టాన్డి కన్సలెంట్, జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం ఎల్.వి.ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ డాక్టర్. అఖిలా మల్లు ప్రకటనలో తెలిపారు. కంటి సమస్యలపై విశాఖపట్నంలోని ఎల్వి ప్రసాద్ నేత్రవైద్యన సంస్థ జిఎంఆర్ వరలక్ష్మి ప్రాంగణం వద్ద థైరాడ్ కంటి రుగ్మతలకు చికిత్స చేయడానికి సమగ్ర రోగి నిర్ధారణ, వైద్య శాస్త్ర సేవలు ను అందజేస్తుందని పేర్కొన్నారు.

ఘనంగా భక్త ఆంజనేయు స్వామి వారి తీర్థ మహోత్సవాలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): రావికమతం మండలం మెడివాడ గ్రామం లో ఈరోజు శ్రీ భక్త ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవాలు ఘనం గా నిర్వహించడం జరిగింది. ప్రతి యేటా వచ్చే రథ సప్తమి రోజు ఈ తీర్థం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ తెలిపారు.ఈ కార్యక్రమం పురస్కరించుకుని గ్రామంలో భక్తులు ఆంజనేయ స్వామి మాలధారణ స్వీకరించారు.సుమారు 50 మంది భక్తులు దీక్ష పూర్తి చేసుకొని ఈరోజు మాల వితరణ చేశారని ఆలయ అర్చకులు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని పలు గ్రామాలు నుండి ప్రజలు పెద్దఎత్తున స్వామి వారిని దర్శించుకుని తమ తమ మొక్కులు తీర్చుకున్నారన్నారు .ఈ సందర్భంగా గ్రామం లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది..దిడ్డి, బాదం పాడు గ్రామ శివారు ప్రాంతం లో భారీగా కోళ్ల పందాలు జరిగాయి.

ఘనంగా రథసప్తమి వేడుకలు

రావికమతం, (విశాఖ సమాచారమ్): మండలం లో గల శ్రీ శివ పంచాయతన ఆలయం లో కొలువైయి ఉన్న శ్రీ సూర్య నారాయణ స్వామి వారి ఆలయం లో రథ సప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేకువ జాము 5 గంటల నుండి కూడా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.ప్రతి సంవత్సరం కంటే ఈ సంవత్సరం భక్తులు ఎక్కువ వచ్చారని ఆలయ అర్చకులు రాచకొండ ఆంజనేయ మూర్తి, లక్ష్మి నారాయణ లు తెలిపారు

ఏపీజేఏసీ జిల్లా శాఖ అధ్యక్షులుగా శ్రీరామ మూర్తి



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లా శాఖ అధ్యక్షులుగా జి. శ్రీరామమూర్తి ఎన్నిక అయ్యారు. ఏపీజేఏసీ అమరావతి సంఘం క్రింద పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లా శాఖల ఎన్నికలు రాష్ట్ర జెఏసీ అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్వర్యంలో శనివారం శ్రీకాకుళంలో జరిగాయి. ఈ ఎన్నికలలో పార్వతీపురం మన్యం జిల్లా శాఖ అధ్యక్షులుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం జి.విభాగం పర్యవేక్షకులు జి. శ్రీరామమూర్తి, ఆసోసియేషన్ అధ్యక్షులుగా యం.శ్రీనివాసరావు (ఆర్.టి.సి), ఉప అధ్యక్షులుగా జి.చంద్రమౌళి (పంచాయతి రాజ్), టి.నాగేశ్వరరావు (ప్రధాన ఉపాధ్యాయులు), ఆర్.రమణమూర్తి (సహకార శాఖ), కె. భవాని (ఏ.ఎన్.ఎం), ప్రధాన కార్యదర్శిగా డి.జి ప్రసాదరావు , కార్యదర్శులుగా వి.గౌరినాయుడు, ఎ.అశోక్, కోశాధికారి టి.విరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల శ్రీరామ మూర్తి కృతజ్ఞతలు తెలిపారు. నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

ఏయూను సందర్శించిన ఎన్‌జిఆర్‌ఐ శాస్త్రవేత్త

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వ విద్యాలయాన్ని నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (ఎన్‌జిఆర్‌ఐ) చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ బి.ప్రశాంత్ కుమార్ పాత్రో సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ అచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో కార్యాయలంలో భేటీ అయ్యారు. ఏయూతో సంయుక్తంగా కలసి పనిచేయాలని వీసీ ఆహ్వానించారు. రెండు సంస్థలు సమిష్టిగా పనిచేస్తూ పరిశోధన రంగంలో మరింత ప్రగతి సాధించడం వీలవుతుందని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఏయూతో అవగాహన ఒప్పందం చేసుకునే అంశాలపై చర్చించారు. ఏయూలో ఎన్‌జిఆర్‌ఐ తరపున చెయిర్ ప్రొఫెసర్‌ను ఏర్పాటు చేయాలని వీసీ సూచించారు. మూడు సంవత్సరాల కాలానికి దీనిని ఏర్పాటు చేయాలని, ఇప్పటికే ఏయూలో పదుల సంఖ్యలో చెయిర్ ప్రొఫెసర్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ దిశగా ఆలోచన చేయాలని ప్రశాంత్ కుమార్ పాత్రో ను కోరారు. ఎన్‌జిఆర్‌ఐతో కలసి పనిచేయడానికి ఏయూ సిద్ధంగా ఉందని, సంయుక్తంగా పనిచేయడానికి అనువైన రంగాలను గుర్తించాలని సూచించారు. వర్సిటీ పరంగా సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు.

కార్యక్రమంలో జియో ఫిజిక్స్ ఆచార్యులు శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్సిటీ తరపున ప్రశాంత్ కుమార్‌ను సత్కరించారు. అనంతరం విభాగ విద్యార్థులకు ప్రశాంత్ కుమార్ ప్రత్యేక ప్రవంగం అందించారు.

సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రథ సప్తమి పర్వదినం సందర్భంగా స్థానిక శ్రీ సూర్యనారాయణ స్వామి శ్రీ సత్యనారాయణ స్వామి వారిని అనకాపల్లి వై. సి. పి పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ దర్శించుకొని స్వామి వారి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎండోమెంట్ ఆలయ కార్యనిర్వహణ కార్యదర్శి కె అదినారాయణ దాడి రత్నాకర్ కు సాదరంగా స్వాగతం పలికి శాలువతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 80 వార్డ్ కార్పొరేటర్ కొణతాల నీలిమ భాస్కర్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ నీలపర్తిట్టి బాబి, యల్లపు శ్రీనివాస్, కోటిపల్లి శ్రీను కోయిలాడ నాగు ఆడారి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో శివరాంపురం - చెళ్ళంపేట జిటి రహదారి నిర్మాణంకు శంకుస్థాపన

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గం బలిజపేట మండలం పరిధిలో గల శివరాంపురం - చెళ్ళంపేట గ్రామాల మధ్య గల గ్రావెల్ రోడ్డును బిట్ రహదారిగా నిర్మాణం చేసేందుకు 2కోట్ల రూపాయలు ఏం డి అర్ నాన్ ప్లానింగ్ నిధులతో 2.66 కిలోమీటర్ల బిట్ రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే అలజంగి జోగారావు చేతుల మీదుగా ఘనంగా శంఖుస్థాపన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో గల ప్రతీ గ్రామానికి పక్కా రహదారులు నిర్మించి మండల కేంద్రానికి అనుసంధానం చేయడమే తమ ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుంది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ మూడున్నరేళ్ల కాలంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అవరం ఉన్న ప్రతీ గ్రామానికి పక్కా రోడ్డు నిర్మాణాలు చేపట్టడం జరిగింది అని నియోజకవర్గం లో స్థాయిలో ఇప్పటికీ 85% పైగా నూతన రహదారి నిర్మాణాలు చేపట్టి దశాబ్దాల కాలంగా అభివృద్ధికి నోచుకోని ఎన్నో రహదారి సమస్యలకు సాస్వత పరిష్కారం చేసి చూపడం జరిగింది అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీ వెలిది సాయిరాం, జెడ్పీటీసీ అలజంగి రవి కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాలవలస మురళీకృష్ణ, స్థానిక సర్పంచ్ రంజా శ్రీనివాసరావు, ఎంపీటీసీ సెర్దింటి లత, మండల అధికారులు ఎంపిడిఓ, ఆర్&బి డిఈ అప్పాజీ, ఏఈ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

డిప్లొమా విద్యార్థులకు మంచి భవిష్యత్తు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పాలిటెక్నిక్ డిప్లమా చేసినవారికి మంచి అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్ వారిదేనని రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు సి.నాగరాజి అన్నారు. పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ సమావేశ మందిరంలో పాలిటెక్నికల్ విద్య ప్రాముఖ్యతపై సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు సి.నాగరాజి అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారులు, ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంకేతిక విద్యా శాఖ సంచాలకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 84 ప్రభుత్వ, 175 ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలు ఉన్నాయని, అయితే విద్యార్థులలో అవగాహన లేక డిప్లమాలో చేరికలు తక్కువగా ఉంటుందని అన్నారు. దానిని మెరుగు పరచాలని అందుకు అందరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. డిప్లమా చదివిన విద్యార్థులకు రాష్ట్రంలోను, దేశ, విదేశాలోనూ మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాలిటెక్నిక్‌లో చదివిన విద్యార్థులు విశాఖపట్నం తదితర ముఖ్య నగరాల్లో పెద్ద పెద్ద కంపెనీల్లో ఏషియన్ పెయింట్స్, టాటా, హెచ్. సి.ఎల్ తదితర పలు కార్పొరేట్ సంస్థల్లో ఏడాదికి రూ.5 నుంచి 8 లక్షల జీతం సంపాదిస్తున్నారని చెప్పారు. డిప్లమా చదివిన విద్యార్థులకు నైపుణ్యం ఎక్కువగా ఉంటుందని, జాతీయ స్థాయిలో ఎన్.ఐ.టి, ఐఐటి వంటి విద్యా సంస్థలలో ప్రవేశానికి మంచి పార్టీ సాధించిన వారు ఎక్కువగా ఉంటారని తెలిపారు. అంతేకాకుండా వివిధ కార్పొరేట్, ప్రభుత్వ రంగాల్లో అధిక శాతం డిప్లమా విద్యార్థులు ఉంటారని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకులు మంచి నైపుణ్యం కలిగినవారు ఉంటారని, జాతీయస్థాయిలో ఉన్న మెరుగైన కళాశాలల నుండి వస్తారని అమె చెప్పారు. పాలిటెక్నిక్ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వారి తల్లి దండ్రులకు తెలియ జేయవలసిన బాధ్యత ఉపాధ్యాయులు పై ఎంతైన ఉందని అమె తెలిపారు. డిప్లమా కళాశాలల్లో మంచి వాతావరణం, మంచి ఆహార భద్రత ఉంటుందని, మంచి పునాది ఉంటుందని వివరించారు. డిప్లమా ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు ప్రచారం విస్తృతంగా చేయాలని ఉపాధ్యాయులను కోరారు. డిప్లమా చేసే విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన పథకాలు క్రింద ఆర్థిక సహాయం అందజేస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు సమష్టిగా బాధ్యత తీసుకొని అవసరమైతే పాఠశాలల్లో కోచింగ్ ఇచ్చి మంచి ఉపాధి అవకాశాలు గల డిప్లమా కోర్సుల్లో విద్యార్థులు జాయిన్ అయ్యేలా చూడాలని సూచించారు. ఐ.టి. డి. ఏ. ఆధ్వర్యంలో కోచింగ్ ఏర్పాటుకు ఆలోచించాలని అన్నారు. 10వ తరగతి తరువాత మంచి భవిష్యత్తు కు పునాది వేయవలసిన బాధ్యత ఉందని అమె అన్నారు. డిప్లమా కోర్స్ లలో ముఖ్యంగా సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఫుడ్ ప్రాసెసింగ్, మెరైన్, టెక్స్‌టైల్ తదితర కోర్సులు ఉన్నాయని వాటికి విదేశాల్లో మంచి డిమాండ్ ఉందని తెలిపారు. మండలవిద్యాశాఖాధికారులు మాట్లాడుతూ పాలిటెక్నికల్ నోటిఫికేషన్ పెద్దగా ఎవరికీ తెలియడం లేదని దానికి విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. పల్లె వాతావరణం నుండి వచ్చే విద్యార్థులకు ఆన్ లైన్ లో దరఖాస్తుపై అవగాహన ఉండదని, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆప్షై చేయలేరని తెలిపారు. కళాశాలల నుండి కొంత సహాయ సహకారాలు కల్పిస్తే డిప్లమా కోర్స్ కి పూర్వ వైభవం వస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.టీ.డి.ఏ. పి. ఓ. సి. విష్ణుచరన్, గుమ్మ లక్ష్మీ పురం పాలిటెక్నికల్ కళాశాల ప్రిన్సిపాల్ టీ. జగదీష్ బాబు, మండల విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో రక్త హీనత నివారించాలి

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పిల్లల్లో రక్తహీనత నివారణకు ఐరన్ ఫోలిక్ యాసిడ్ సిరప్ లను క్రమం తప్పకుండా వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డి ఐ ఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈ మేరకు ఆయన పట్టణంలో 22 , 23 వార్డుల్లో అంగన్వాడీ కేంద్రం లో వైద్య సిబ్బంది చిన్నారులకు వేస్తున్న ఐరన్ సిరప్ ల కార్యక్రమాన్ని పర్యవేక్షణ చేశారు. ఆరు నెలల నుండి ఐదు సంవత్సరాల వయసు వరకు ఉన్న పిల్లలకు వారానికి రెండుసార్లు క్రమం తప్పకుండా ఐరన్ సిరప్ లను చేయాలని వైద్య సిబ్బందికి , అంగన్వాడీ సిబ్బంది కి సూచించారు. అదేవిధంగా పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ రికార్డులను పరిశీలించి పోషకాహారలోప , సరిగా శారీరక ఎదుగుదల లేని , బరువు తక్కువగా ఉన్న ,రక్త హీనత గల పిల్లల ను గుర్తిస్తే వెంటనే ఎన్ ఆర్ సి కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. వైద్యసిబ్బంది , అంగన్వాడి సిబ్బంది సమన్వయంతో ఐదు సం. లోపు పిల్లలకు చెందిన అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పూర్తి స్థాయిలో నిర్వహించాలని మరియు ఎప్పటికప్పుడు పిల్లల ఆరోగ్య పర్యవేక్షణ చేసి వివరాలను అప్డేట్ నమోదు చేయాలని డి ఐ ఒ. జగన్మోహన్ సూచనలు చేశారు. అదేవిధంగా ఈరోజు నిర్వహించిన సార్వత్రిక టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ బి. పుష్ప , జయగౌడ్ , వైద్య సిబ్బంది , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆడాలి వ్యూ పాయింట్ వద్ద రిసార్ట్స్ నిర్మాణం

పార్వతీపురం/సీతంపేట, (విశాఖ సమాచారమ్): ఆడాలి వ్యూ పాయింట్ వద్ద రిసార్ట్స్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. సీతంపేట ప్రాంతంలో శని వారం పర్యటించిన జిల్లా కలెక్టర్ వివిధ అభివృద్ధి పనులు పరిశీలించారు. సీతంపేటలో నిర్మిస్తున్న మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి భవనాల నిర్మాణాన్ని, తదుపరి ఆడలి వ్యూ పాయింట్ ను సందర్శించారు. అడాలిలో రూ.2.30 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించే రిసార్ట్స్ ప్లాన్స్, డ్రాయింగ్స్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి సంతృప్తి చెందారు. త్వరగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసి పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారిని ఆదేశించారు. జిల్లాలో మంచి ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, వాటిని అభివృద్ధి చేసి పర్యాటక ఆకర్షణకు నిలయంగా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. వన్ డన్ వికాస్ కేంద్రాలు ద్వారా నిర్వహిస్తున్న జిడిపెపుని తయారీ కేంద్రాన్ని సందర్శించి ఇలాంటి పరిశ్రమల స్థాపన ద్వారా మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని ఆయన స్పష్టం చేశారు. గిరిజన ఉత్పత్తులకు విలువ ఆధారిత కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. మల్టీ స్పెషాలటీ ఆసుపత్రి నిర్మాణం వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. త్వరగా ఆసుపత్రి సేవలు గిరిజనులకు చేరువ కావాలని ఆయన పేర్కొన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఉత్తమ వైద్యానికి కేంద్ర బిందువుగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం ఐటిడిఎ కార్యాలయంలో వివిధ శాఖలతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పనుల ప్రగతి వేగవంతం కావాలని ఆదేశించారు. గృహ నిర్మాణాలు ఉగాది నాటికి గరిష్ఠంగా పూర్తి చేయాలని, లబ్దిదారులు గృహ ప్రవేశాలు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి డా.బి. నవ్య, పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ పార్వతి, గిరిజన సంక్షేమ శాఖ కార్యనిర్వాహక ఇంజినీర్ జి.మురళి, ఐటిడిఎ డిపిఓ సతీష్ కుమార్, టిపిఎంయు ఏపిఓ, మండల అధికారులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం తో రాష్ట్ర టిడ్కో చైర్మన్ ఆత్మీయ కలయిక

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం సభ్యులు ఏ.పి.టిడ్కో చైర్మెన్ జమ్మాన ప్రసన్న కుమార్లు మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు.వారి యొక్క పర్యటనలో భాగముగా విశ్వబ్రాహ్మణ కులం సంఘం లో చేతి వృత్తి ద్వారా బంగారపు ఆభరణాలు తయారు చేసే కార్మికులు తో ఆత్మీయ కలయిక వారి యొక్క జీవనోపాధికి ప్రభుత్వము నుండి సహాయం అందించమని వినతి పత్రం సమర్పించడం బంగారపు ఆభరణాలు తయారునే చేతి వృత్తిగా జీవనాధారం చేసుకొని బ్రతుకుతున్న కొన్ని వందల కుటుంబాలు నేడు ఆభరణాల తయారీలో వస్తున్నటువంటి ఆధునిక పద్ధతుల వలన వారి మనుగడ కష్టతరంగా ఉండటం వలన వారందరికీ ప్రభుత్వము నుండి జీవనోపాధికి అవసరమైన తోడ్పాటును అందించమని కోరుతూ వారి సంఘం తరుపున చైర్మెన్ కి విజ్ఞప్తి చెయ్యడం జరిగింది.పై విజ్ఞప్తి పై స్పందిస్తూ భారత దేశములో ఏ రాష్ట్రములో లేని విధముగా సుమారుగా 56 బి సి కుల వారికి ప్రత్యేక కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి వివిధ ప్రత్యేక ప్రభుత్వ పథకాల ఆర్థిక సహకారం అందిస్తూ వారి జీవనోపాధికి సామాజికాభివృద్ధికి తోడ్పాటు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఈ ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని వర్గాల వారి అభివృద్ధి జరుగుతుందని కనుక మీ యొక్క సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకునివెళ్లి తగు న్యాయం పీలైనంత త్వరలో చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా ఇటువంటి వృత్తిని ఎంచుకొన్న వారు వారి యొక్క వృత్తి నైపుణ్యం పెంచుకోవడానికి ఇతర రాష్ట్రాలకు వెళ్లి అక్కడ ఉన్నటువంటి వృత్తి తీరును నేర్చుకొనే వారు ఉంటే వారికి కూడా ప్రత్యేకముగా అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.అంతే కాకుండా గత కరోనా సమయములో ఈ వృత్తినే జీవనాధారంగా ఎంచుకొని జీవించినటువంటి ముంతా నాగేశ్వరరావు మరణించడం జరిగింది, తదుపరి వారి కుటుంబం నకు జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితిలో వారి కుమారునికి ఏ.పి.టిడ్కో లో ఉద్యోగము ఇప్పించి వారి కుటుంబానికి అండగా నిలిచినందుకు ఈ కుల సంఘాల పెద్దలందరూ కలిసి చైర్మెన్ కి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.పై ఈ కార్యక్రమంలో బంగారపు పని చేసే కులవృత్తి సంఘం పెద్దలు,నాయకులు మరియు వై ఎస్ ఆర్ పార్టీ నాయకులూ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

గ్రూప్ 1ప్రిలిమినరీ లో సత్తా చాటిన గిరి పుత్రులు

పాడేరు, (విశాఖ సమాచారమ్): గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో గిరి పుత్రులు సత్తా చాటారు.వేపగుంట యూత్ శిక్షణా కేంద్రంలో ఐటిడిఎ అందిస్తున్న సివిల్స్ శిక్షణను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధిస్తున్నారు. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆనెల 8వ తేదీన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలకు సివిల్స్ శిక్షణ పొందుతున్న 45మంది అభ్యర్థులు గ్రూప్ 1పరీక్షలు రాసారు.వీరిలో 12 మంది మెయిన్స్ కు అర్హత సాధించారు. ఈ సదర్భంగా ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి ఆర్. గోపాల కృష్ణ శనివారం అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. మెయిన్స్ లో మంచి ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలు సాధించి ఐటిడిఎకు అల్లూరి సీతారామరాజు జిల్లా కు మంచి పేరు తీసుకుని రావాలని కోరారు. ప్రయత్నమే విజయానికి మొదటి గెలుపని చెప్పారు.ప్రతి అభ్యర్థి గెలుపు సాధించే వరకు సాధన చేయాలని ఐటిడిఎ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. సివిల్స్ లో ర్యాంకులు సాధించే సామర్థ్యం,సత్తా గిరిజన విద్యార్థుల్లో ఉందని అన్నారు. ఎవరూ నిరాశ నిస్పృహలకు లకు లోనుకాకుండా చదువుకోవాలని చెప్పారు.

దరఖాస్తులను నెల లోగా గ్రౌండింగ్ చేయాలి

విజయనగరం: పరిశ్రమల స్థాపనకు అందిన దరఖాస్తులను నెల రోజుల్లోగా గ్రౌండింగ్ జేరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూర్య కుమారి ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు దరఖాస్తులను గడువు లోగానే పరిష్కరించాలని అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా స్థాయి పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఫుడ్ ఉద్యాన శాఖ, మత్స్య శాఖల ద్వారా ఏ.ఎం.జి.ఎస్.వై క్రింద యువత కు అవకాశాలు కల్పించాలని సూచించారు.

జిల్లాలో పరిశ్రమల స్థాపన కోసం అక్టోబర్ నుండి జనవరి వరకు 104 దరఖాస్తులు అందగా 82 దరఖాస్తులను ఆమోదించడం జరిగిందని, కాలుష్య నియంత్రణ శాఖ వద్ద 19 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, 3 దరఖాస్తులు తిరస్కరించడం జరిగిందని పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పాపా రావు వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను నేరుగా తిరస్కరించవద్దని,దరఖాస్తు లోని లోపాలను సవరించి తిరిగి సమర్పించమని చెప్పి, అందుకు తగు సలహాలను అందించాలని సూచించారు. ఎస్.సి., ఎస్.టి, మహిళల కు సబ్సిడీ 35 నుండి 45 శాతం వరకు ఉండని, అవగాహన కలిగించి ఆసక్తి ఉన్నవారిని ప్రోత్సహించాలని తెలిపారు.

మాల్స్ , దుకాణాల్లో భద్రతా తనిఖీలు:

వినియోగదారులకు కనీస భద్రత ఉండేలా దుకాణాల్లో మాల్స్ లో భద్రతా అంశాలను తనిఖీ చేసి ఆడిట్ నివేదిక నందించాలని ఆదేశించారు. అగ్నిమాపక, లేబర్, మున్సిపల్ శాఖల వారు సంయుక్తంగా ఈ తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎంట్రీ, ఎగ్జిట్ ద్వారాలు వేర్వేరుగా ఉండాలని, ఫైర్ సామాగ్రి, అత్యవసర పరిస్థితి అందుబాటు లో ఉండాలని, నిబంధనలను పాటించని వాటి లైసెన్స్ రద్దు చేయాలనీ అన్నారు.

సమావేశం లో డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కళ్యాణ చక్రవర్తి, లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస రావు, జిల్లా అధికారులు, ఎపిఐఐసి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

శ్రీడాభారతి ఆధ్వర్యంలో ఘనంగా సూర్య నమస్కారాలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): స్థానిక ఉషోదయ విద్యా సంస్థల ప్రాంగణంలో అనకాపల్లి జిల్లా శ్రీడాభారతి అధ్యక్షులు, ఉషోదయ స్కూల్ ప్రిన్సిపల్ పసుమర్తి శ్రీనివాసరావు అధ్యక్షతన రిటైర్ ఆర్టెడి తిరుపతి రావు ముఖ్య అతిథిగా పాల్గొని రథసప్తమి సందర్భంగా సూర్య నమస్కారాలు పై అవగాహన కార్యక్రమం మరియు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సూర్య నమస్కారాలు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వీటిని ప్రతిరోజు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రేమ సమాజం ప్రసాద్ రాజు, ఉషోదయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ దొరబాబు, డీన్ శ్రీనాథ్ వాసు, విశ్వనాథం, కన్యయ్య శెట్టి, హరికిరణ్ ,చోడవరం శ్రీడా భారతీయ అధ్యక్షుడు, గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ పుల్లేటి గణేష్ పాల్గొన్నారు.

కొత్తవూరు గిరిజన గ్రామంలో దాహం కేకలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మండలం, పెదమరికి పంచాయతి, కొత్తవూరు గిరిజన గ్రామ ప్రజలు మంచి నీటి కోసం గగ్గోలు పెడుతున్నారు. ఈ మేరకు సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ పార్టి ఆధ్వర్యంలో ఆ గ్రామ మహిళలు శనివారం కాళీబిందులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆపార్టీ పార్వతీపురం మన్యం జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సంగం మీడియా ముఖంగా మాట్లాడుతూ.... కొత్తవూరు గిరిజన గ్రామ ప్రజలకు గత మూడు నెలలుగా త్రాగు నీరు అందడడం లేదని అన్నారు. మంచి నీటి పైపులు అలంకరణకే తప్ప ప్రజల దాహం తీర్చడం లేదని ఆరోపించారు. ఫలితంగా ప్రజలు చేతిపంపులు, నూతులు మీద ఆధారపడాల్సి వస్తుందని అన్నారు. ఇలా అయితే వేసిని కాలంలో తీవ్ర నీటి ఎద్దడి ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. కావున పాలకులు, అధికారులు స్పందించి మంచి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. మూడు రోజుల్లో సమస్యపరిష్కరించని యెడల పెదమరికి పంచాయతి సచివాలయ కార్యాలయం ఎదుట ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆ గ్రామ మహిళలు మరియమ్మ, శకుంతల, బంగారమ్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఐసీఐటీవై 2023లో కియాకు గొప్ప ప్రశంశలు

నేషనల్, (విశాఖ సమాచారమ్): దేశంలోనే అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదారులలో ఒకటి కియా ఇండియా, ICOTY 2023లో గొప్ప విజయాలు సాధించింది. ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ (ICOTY) 2023గా కియా కారెన్స్ కు గౌరవం దక్కింది మరియు కియా ఈవీ6 గ్రీన్ కార్ అవార్డ్ 2023ని ICOTY ద్వారా గెలుచుకుంది. దీనితో, ఒకే సంవత్సరంలో రెండు ICOTY అవార్డ్స్ గెలుపొందిన మొదటి బ్రాండ్ గా కియా గుర్తింపు పొందింది.

ఆటోమోటివ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా ICOTY అవార్డ్స్ నిర్వహించబడుతున్నాయి. ఇవి దేసంలోనే అత్యంత గొప్ప ఆటోమోటివ్ అవార్డ్స్ గా పేరు పొందాయి మరియు భారతదేశపు ఆటోమోటివ్ పరిణామకు అస్కాట్స్ గా కూడా సూచించబడతాయి. అవార్డ్ అనేది నిపుణుల మరియు ఉత్తమమైన కొత్త కారు గురించి స్వతంత్రమైన నిర్ణయం. అత్యంత అనుభవం గల జ్యూరీ సభ్యులు ఏక నిర్ణయం విజేతను ఎంచుకోవడానికి బాధ్యులు. విజేతను నిర్ణయించే సమయంలో ధర, ఇంధన సామర్థ్యం, స్టైలింగ్, సౌకర్యం, భద్రత, పనితీరు, ఆచరణీయత, సాంకేతిక నవ్యత, డబ్బుకు తగిన విలువ మరియు భారతదేశపు డ్రైవింగ్ పరిస్థితులు కోసం అనుకూలత వంటి ప్రమాణాలను ముఖ్యమైన అంశాలుగా పరిగణన చేస్తారు.

టే-జున్ పార్క్, మేనేజింగ్ డైరక్టర్ & సీఈఓ, కియా ఇండియా ఇలా అన్నారు, "కియా కుటుంబంలో మా అందరికి ఇది గర్వించదగిన క్షణం. కేవలం ఒకటి కాదు రెండు ప్రతిష్టాత్మకమైన ICOTY గౌరవాలు - కియా కారెన్స్ గొప్ప 'ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్' గెలుచుకుంది మరియు మా ఫ్లాగ్ షిప్ ఈవీ, ద ఈవీ6 ICOTY' ఐసీఐటీవై ద్వారా గ్రీన్ కార్ అవార్డ్ 2023' గా ప్రశంశ అందుకుంది. ఈ గుర్తింపు కోసం మా గౌరవనీయమైన ICOTY జ్యూరీ సభ్యులకు ధన్యవాదాలు. ఇది కియా బ్రాండ్ కు ఎంతో అర్థమైన గుర్తింపు మరియు మా సాంకేతిక పరాక్రమం, సామర్థ్యాలు మరియు భారతదేశపు మార్కెట్ ను అర్థం చేసుకోవడం గురించి ఇది ఎంతగానో చెబుతుంది. ఇది భారతదేశంలో మా విజయ యాత్రకు ఫలితం మరియు పని చేస్తూ ఉండటానికి మరియు ప్రేరేపిత భవిష్యత్తు దిశగా తోడ్పడటానికి పని చేస్తూనే ఉండటానికి ఇది మాకు ఒక గొప్ప ప్రేరణగా నిలుస్తుంది."

కియా కారెన్స్ అనేది ఒక ఆసక్తిని కలిగించే ప్యాకేజీలో ఎస్ యూవీ యొక్క స్పోర్టినెస్ మరియు కుటుంబ వాహనం యొక్క ఆధునికతను తెచ్చిన కియా నుండి భారతదేశంలో తయారైన అంతర్జాతీయ ప్రొడక్ట్. ద కియా కారెన్స్ సౌకర్యవంతమైన మరియు విశాలమైన మూడు -వరుసల సీట్లు గల రిక్రియేషనల్ వెహికల్. ఇది ఆధునిక భారతదేశపు కుటుంబాలు కోసం రూపొందించబడింది.

సమాజంలో రోజురోజుకూ విలువలు పతనమైపోతున్నాయి

విజయనగరం: డబ్బు, పాశ్చాత్య పోకడల ప్రభావంతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నం అయిపోయిందని, దాని ప్రభావంతో సమాజంలో విలువలు రోజురోజుకూ పతనమైపోతున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కల్యాణ చక్రవర్తి ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల్లో నైతిక విలువలు కొరవడుతున్నాయని దీనిపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరత ఉందని పేర్కొన్నారు. సమాజంలో చోటు చేసుకుంటున్న దుష్పరిణామాలు తగ్గాలంటే పటిష్టమైన కుటుంబ వ్యవస్థ ఏర్పడాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం న్యాయ సేవా సదన్ భవనంలో నల్సా మాడ్యులో మెగా న్యాయ అవగాహన శిబిరం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.హెచ్.వి. లక్ష్మీ కుమారి సభకు అధ్యక్షత వహించగా.. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. సాయి కల్యాణ చక్రవర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళల అక్రమ రవాణా, వాణిజ్య లైంగిక దోపిడీ, వయోవృద్ధుల రక్షణ వారికి అందుతున్న న్యాయ సేవలపై ప్రసంగించారు.

డబ్బు సంపాదన, ఆస్తులు కూడబెట్టడమే ప్రధానంగా చాలా మంది జీవిస్తున్నారని ఇది సమాజానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లలకు పర్యవేక్షణ లోపం ఉంటుందని దీని వల్ల వారిలో నైతిక విలువలు కొరవడుతున్నాయని.. దాని దుష్పరిణామాలు సమాజంపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు. పిల్లల్ని పెంచే విధానంలో, చదువు చెప్పే విధానంలో మార్పు రావాలని హితవు పలికారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమాజ హితమే లక్ష్యంగా పిల్లల్ని తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. అన్ని డబ్బుతోనే జరగవని, మన చుట్టూ ఉన్నవారితో సఖ్యతగా మెలగాలని, ఇతరులకు తోడ్పడాలని హితవు పలికారు. మనం ఎంత డబ్బు సంపాదించినా మనకంటూ కొంతమంది అప్తులను సంపాదించుకోలేకపోతే ఆ జీవితం వ్యర్థమవుతుందని ఉపదేశించారు. కర్మ సిద్ధాంతానికి లోబడి అందరూ ఉండాల్సిందేనని, దానిని కాదని తప్పులు చేస్తే జీవితం చరమాంకంలో దాని ఫలితాలు అనుభవించక తప్పదని హెచ్చరించారు. వయసుతో పాటు చోటు చేసుకొనే హార్మోన్ల ప్రభావం గురించి యుక్త వయసుకు వచ్చిన యువతీ, యువకులకు విడమరిచి చెప్పి, వారు దారితప్పకుండా మాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని సూచించారు. మానవుడికి కోరికలు అనంతమని వాటిని అదుపు చేసుకొని ముందుకు సాగినప్పుడే బంగారు భవిష్యత్తు లభిస్తుందని.. లేదంటే అథఃపాతాళానికి పోతారని ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు. బెంగుళూరులో ఒక విద్యా సంస్థలో చదివే విద్యార్థుల బ్యాగుల్లో సిగరెట్టు, కండోమ్‌లు, ఇతర హానికర వస్తువులు లభించటం, యుక్త వయసుకు వచ్చిన యువతులను పరాయి దేశాలకు తరలిస్తున్న ఘటనలు తనని కలిచివేశాయని ప్రధాన న్యాయమూర్తి విచారం వ్యక్తం చేశారు. బాధితులకు చట్టాలు ఎప్పుడూ అండగా నిలుస్తాయని భరోసా ఇచ్చారు.

జిల్లా కోర్టు ఒకటో అదనపు న్యాయమూర్తి కె. రాధారత్నం మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని సూచించారు. యౌవనవృద్ధులకు, పిల్లలకు అనేక మార్గాల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. మన చుట్టూ ఉండేవాళ్లలోనే మనకి శత్రువులు ఉంటున్నారని అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రేమ అనే ఉచ్చులో పడి పిల్లలు వారి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అమె ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లా కోర్టు నాలుగో అదనపు న్యాయమూర్తి షేక్ సికిందర్ భాషా మాట్లాడుతూ సమాజ స్థితిగతులను అర్థం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ జివించాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గిఫ్ట్ డీడ్‌లు రాసేటప్పుడు జాగ్రత్తగా వహించాలని.. అలా రాసినప్పటికీ పిల్లల నుంచి అపాయం ఉందని భావిస్తే దాన్ని తిరిగి తీసుకోవచ్చని, దీనికి చట్టం ఒప్పుకుంటుందని పేర్కొన్నారు. రివర్స్ మార్ట్ గేజ్ విధాన సౌజ్యాన్ని వినియోగించుకొని వయో వృద్ధులు లబ్ధి పొందవచ్చని సూచించారు. చట్టాలు చాలా బలంగా పని చేస్తాయని బాధిత వర్గాలకు ఎప్పుడూ తోడుగా నిలుస్తాయని పేర్కొన్నారు.

వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జగదీష్ బాబు, సీడబ్ల్యుసీ ఛైర్ పర్సన్ హిమబిందు మహిళలకు, వృద్ధులకు జరుగుతున్న అన్యాయాలు, న్యాయ సేవలపై మాట్లాడారు. పిల్లలు ప్రేమ అనే మోజులో పడి జీవితాలను చెడగొట్టుకుంటున్నారని హిమబిందు ఆవేదన వ్యక్తం చేశారు. వయో వృద్ధులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అందుతున్న పథకాలు, సేవలపై వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ జగదీష్ వివరించారు. దిశా యాప్ వినియోగాలు, దిశ పోలీస్ స్టేషన్ ద్వారా అందుతున్న సేవల గురించి దిశా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ. లక్ష్మి వివరించారు. ఫోన్ పోగొట్టుకున్నట్లయితే 89779 45606 ఫోన్ నంబరును సంప్రదించి సాయం పొందవచ్చని సూచించారు. ఎల్డర్ లైన్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ వృద్ధుల సౌకర్యార్థం 14567 టోల్ ఫ్రీ నంబర్ను అందుబాటులోకి తీసుకొచ్చామని ఏ సహాయం కావాలన్నా సంప్రదించాలని చెప్పారు. అనంతరం సంబంధిత పోస్టర్ ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తుల చేతుల మీదుగా ప్రారంభించారు.

స్టాళ్లలో వస్తు ప్రదర్శన.. వైద్య శిబిరం

మెగా న్యాయ అవగాహన శిబిరంలో భాగంగా న్యాయ సేవా సదన్ భవనంలో స్టాళ్లు ఏర్పాటు చేశారు. డీఆర్డీఏ, మెప్మా, సమాఖ్య సభ్యులు తయారు చేసిన వస్తువులు, చేనేత వస్త్రాలను ప్రదర్శనలో ఉంచారు. శిబిరానికి వచ్చిన వారి సౌకర్యార్థం వైద్య శిబిరం కూడా ఏర్పాటు చేశారు.

సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.హెచ్.వి. లక్ష్మీకుమారి, ఇతర న్యాయ ప్రముఖులు, న్యాయవాదులు, వయో వృద్ధులు, వివిధ సంస్థల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివేకా కేసులో హైదరాబాద్ సీబీఐ కోర్టు తాళి అడుగు- ఫిబ్రవరి 10న రావాలని వారందరికీ సమన్లు..!

ఏపీలో తీవ్ర సంచలనం రేపిన మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సీబీఐ దర్యాప్తు ఓవైపు కొనసాగు తండగానే, మరోవైపు హైదరాబాద్ సీబీఐ కోర్టు విచారణ ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాలతో హైదరాబాద్ సీబీఐ కోర్టుకు మారిన ఈ కేసులో విచారణ ప్రారంభించేందుకు ఏలూరి కోర్టు ఇవాళ కీలక ఆదేశాలు జారీ చేసింది.

వైఎస్ వివేకా హత్య కేసులో విచారణ ప్రక్రియ ప్రారంభించిన సీబీఐ కోర్టు.. ఇవాళ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా వైఎస్ వివేకా హత్య కేసులో ప్రధాన, అనుబంధ ఛార్జ్ షీట్ ను విచారణకు స్వీకరించింది. అలాగే వైఎస్ వివేకా హత్య కేసుకు SC/01/2023 నంబరు కేటాయించింది. వైఎస్ వివేకా హత్య కేసులో బదుగురు నిందితులకు సీబీఐ కోర్టు సమన్లు జారీ చేసింది. సీబీఐ కోర్టు నుంచి సమన్లు అందుకున్న నిందితుల్లో ఎర్ర గంగిరెడ్డి, వై.సునీల్ యాదవ్, జి.ఉమాశంకర్ రెడ్డి, షేక్ దస్తగిరి, డి.శివశంకర్ రెడ్డి ఉన్నారు.

హైదారాబాద్ సీబీఐ కోర్టు నుంచి సమన్లు అందుకున్న బదుగురు నిందితులు .. ఫిబ్రవరి 10న విచారణకు హాజరు కావాలని సీబీఐ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. దీంతో ఫిబ్రవరి 10న తొలిసారి విచారణ ప్రారంభించేందుకు సీబీఐ కోర్టు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇటీవల కడప నుంచి హైదరాబాద్ సీబీఐ కోర్టుకు బదిలీ అయిన తర్వాత ఈ కేసు విచారణ ఇదే తొలిసారి. మరోవైపు ఇవాళ హైదరాబాద్ లో సీబీఐ అధికారుల ముందు విచారణకు ఈ కేసులో అనుమానితుడిగా ఉన్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హాజరవుతున్నారు. సీబీఐ కోర్టు విచారణ ప్రారంభించేలోపు కీలక సాక్ష్యాలు ప్రవేశ పెట్టేందుకు సీబీఐ సిద్ధమవుతోంది.

ఎమ్మెల్యే జోగారావును మర్యాద పూర్వకంగాకలిసిన తెలికుల సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్ పర్సన్



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): బలిజపేట మండలం కేంద్రంలో 10 సెంట్లు స్థలాన్ని తెలుకులి సంక్షేమ సంఘం సామాజిక భవన నిర్మాణానికి కేటాయించి నందుకు ఎమ్మెల్యే అల జంగి జోగారావుకి ప్రత్యేక ధన్యవాద ములు తెలియచేసిన స్టేట్ కార్పొరేషన్ చైర్ పర్సన్, అధ్యక్షులు, సభ్యులురాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం సభ్యులు అంతా కలిసి చేస్తున్న రాష్ట్ర పర్యటనలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా ఈరోజు ఉదయం పార్వతీపురంలో గల స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావు నీ క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలుసుకుని పుష్ప గుచ్చాలను అందచేసి శాలువాతో ఘనంగా సత్క రించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా మధుసూదన్ , రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు నరవ అనంతరం , స్టేట్ కార్పొరేషన్ వైర్పర్సన్ శ్రీమతి సంకిన భవాని ప్రియ , దేవ తెలికుల రాష్ట్ర సమై క్య అధ్యక్షులుఅడ్డా వీర వెంకటరాజు, గాండ్ల, దేవ తెలుకలి, తెలుకలి కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్లు ఉయ్యూరు నాని, చెవిటి వెంకటరమణారావు, మన్యం జిల్లా అధ్యక్షులు రాపుపల్లి రామయ్య మాస్టారు, అధ్యక్షులు జి టి ఎస్ ప్రసాద్, కోశాధికారి కెల్లా శ్రీను తదితరులు మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పార్వతీపురం పట్టణ తెలుకలి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు వెంట పాల్గొన్నారు.

కీరన్ పొలార్డ్‌కు కచ్చితంగా బౌలింగ్ చేయడంతో పాటు, అతన్ని జెట్ చేసి, ఆ క్షణాలను ఆస్వాదించాలని కోరుకుంటున్నాను

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కీరన్ పొలార్డ్‌కు బౌలింగ్ చేయాలని కోరుకుంటున్న విషయమై సంచిత్ శర్మ మాట్లాడుతూ, "అవును, స్పష్టంగా చెప్పాలంటే, ప్రతి జట్టులో కొంతమంది ఆలుగాళ్లు నేను బౌలింగ్ చేయాలని కోరుకుంటూ, అవకాశం కోసం వేచి చూస్తున్నాను. ముంబై ఇండియన్స్ జట్టు ఆటగాడు కీరన్ పొలార్డ్‌కు కచ్చితంగా బౌలింగ్ చేయడంతో పాటు, అతన్ని జెట్ చేసి, ఆ క్షణాలను ఆస్వాదించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు.

డీపీ వరల్డ్ ఐఎల్‌టీ20 మ్యాచ్‌లు 13 జనవరి 2023న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో ప్రారంభం అయ్యాయి. లీగ్ ప్రారంభ ఎడిషన్‌లో ఆడేందుకు కొంతమంది గొప్ప క్రికెట్ సూపర్ స్టార్‌లు ఇప్పటికే యూఏఈకి చేరుకున్నారు. టోర్నమెంట్ ప్రస్తుతం యూఏఈకి అరుదుచంతమైన, ప్రపంచ స్థాయి క్రికెట్ సౌకర్యాలు ఉన్న దుబాయ్, అబుదాబి మరియు షార్జాలలో 34-మ్యాచ్ ఫార్మాట్‌లో నిర్వహిస్తున్నారు. ఇందులో 100 మంది అంతర్జాతీయ మరియు 24 యూఏఈకి చెందిన ఆటగాళ్లతో కూడిన ఫ్రాంచైజ్ జట్లలో అబుదాబి నైట్ రైడర్స్ (నైట్ రైడర్స్ గ్రూప్), డెసర్ట్ వైపర్స్ (లాన్సర్ క్యాపిటల్), దుబాయ్ క్యాపిటల్స్, గల్ఫ్ జెయింట్స్ (అదానీ స్పోర్ట్స్‌లైన్), ఎంఐ ఎమిరేట్స్ (రిలయన్స్ ఇండస్ట్రీస్) మరియు షార్జా వారియర్స్ (కాప్రి గ్లోబల్) ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు జి లీనియర్ ఛానెల్స్, డిజిటల్ ప్లాట్‌ఫారమ్, జీ5 అలాగే, జీ సినిమా ఎస్డీ, జీసినిమా హెచ్‌డీ, జీ అన్‌మాల్ సినిమా & పిక్చర్స్ హెచ్‌డీ & ఫ్లిక్స్ ఎస్‌డీ & ఫిక్స్ హెచ్‌డీ, జీ జెస్ట్ ఎస్‌డీ, జీ జెస్ట్ హెచ్‌డీ, జీ బంగ్లా సినిమా, జీ తిరై మరియు యూఏఈ మరియు ఎంఇఎన్ఎ ప్రాంతాలలో క్రికెథ్రిల్‌లో ఈ ఉత్తేజకరమైన క్రికెట్ లీగ్ ప్రత్యక్ష ప్రసారాలను వీక్షించవచ్చు.

లోకేష్ పాదయాత్రలో బండారు అప్పిలనాయుడు

పరవాడ, (విశాఖ సమాచారమ్): యువ గళం పేరుతో మొదలు పెట్టిన లోకేష్ పాదయాత్రలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణ మూర్తి తనయుడు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు నేను సైతం అంటూ శనివారం పాల్గొని సంఘీభావన తెలిపారు.

30, 31 తేదీల్లో బ్యాంకులు పనిచేస్తాయ్.. ఉద్యోగుల సమ్మె వాయిదా

తమ డిమాండ్ల సాధన కోసం బ్యాంకు ఉద్యోగులు తలపెట్టిన సమ్మె వాయిదా పడింది. జనవరి 30, 31 తేదీల్లో రెండు రోజుల పాటు దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు బ్యాంక్ యూనియన్ల ఐక్య వేదిక యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే తమ నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు యూఎఫ్‌బీయూ శనివారం వెల్లడించింది.

ఐదు రోజుల పనిదినాలు, ఎన్‌పీఎస్ రద్దు, వేతన పెంపు సవరణపై చర్చలకు అహ్వానించడం, ఖాళీగా ఉన్న విభాగాల్లో నియామకాలు తదితర డిమాండ్ల సాధనకు బ్యాంకు యూనియన్లు ఈ సమ్మె తలపెట్టాయి. అయితే ఈ డిమాండ్లపై చర్చ నిమిత్తం జనవరి 31న బ్యాంకు యూనియన్లతో సమావేశమయ్యేందుకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ అంగీకరించింది. దీంతో సమ్మె నిర్ణయాన్ని వాయిదా వేసినట్లు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ సీహెచ్ వెంకటాచలం తెలిపారు. దీంతో జనవరి 30, 31 తేదీల్లో బ్యాంకులు యథావిధిగా పనిచేయనున్నాయి.

భారత్ జోడో యాత్ర భద్రతా లోపాలపై అమిత్‌షాకు ఖర్గే లేఖ

న్యూఢిల్లీ: భారత్ జోడో యాత్ర లో భద్రతా లోపాలు తలెత్తడం, ఆ కారణంగా కశ్మీర్‌లో యాత్ర నిలిపివేయాల్సి రావడాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కేంద్ర హోం మంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్లారు. భారత్ జోడో యాత్ర సజావుగా సాగేందుకు తగినంత భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు తగిన జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు అమిత్‌షాకు ఖర్గే శనివారంనాడు ఒక లేఖ రాశారు. భాజిగుండ్‌లో రాహుల్ గాంధీ చుట్టూ ఉన్న భద్రతా సిబ్బందిని జమ్మూకశ్మీర్ పోలీసులు శుక్రవారం ఉహసంహరించడంతో యాత్రను సస్పెండ్ చేసిన నేపథ్యంలో ఖర్గే లేఖ ప్రాధాన్యత సంతరించుకుంది."రాబోయే రెండు రోజుల్లో పెద్ద సంఖ్యలో జనం యాత్రలో పాల్గొంటారని మేము అంచనా వేస్తున్నాం. శ్రీనగర్‌లో ఈనెల 30న ఫంక్షన్ కూడా జరుపుతున్నాం. యాత్ర ముగింపు సందర్భంగా జరుపుతున్న ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేతలు, ఇతర రాజకీయ పార్టీల ముఖ్య నేతలు హాజరవుతున్నారు. మీరు (అమిత్‌షా) వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని, యాత్ర ముగిసేంత వరకూ తగిన భద్రతా ఏర్పాట్లు చేయాలంటూ సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరుతున్నాం" అని ఆ లేఖలో ఖర్గే కోరారు. భారత్ జోడో యాత్రలో దురదృష్టవశాత్తూ భద్రతా వైఫల్యాలు తలెత్తడంతో తాను ఈ లేఖ రాయాల్సి వస్తోందని అన్నారు. రాహుల్ గాంధీ సెక్యూరిటీ డిటైల్స్ ఇన్‌చార్జి సలహా మేరకే యాత్రను సస్పెండ్ చేయాల్సి వచ్చిందని వివరించారు. యాత్ర పూర్తయ్యేంత వరకూ పూర్తి భద్రత కల్పించగలమంటూ జమ్మూ కశ్మీర్ పోలీసులు చేసిన ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని, అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. భారత్ జోడో యాత్రలో సామాన్య ప్రజానీకం పెద్ద సంఖ్యలో హాజరవుతున్నందున ఏ రోజు ఎంతమంది హాజరవుతారనేది అంచనా వేసి చెప్పడం నిర్వాహకులకు కష్టమవుతుందని, సామాన్య ప్రజానీకం భారత్ జోడో యాత్రకు బ్రహ్మరథం పడుతున్నారని ఆ లేఖలో ఖర్గే హోం మంత్రి దృష్టికి తెచ్చారు.రాహుల్ సారథ్యంలోని భారత్ జోడో యాత్ర గత ఏడాది సెప్టెంబర్ 7న కన్యాకుమారిలో ప్రారంభమై 12 రాష్ట్రాల్లో పర్యటించి ఈనెల 30న శ్రీనగర్‌లో ముగియనుంది. 3,500 కిలోమీటర్ల మేర కాంగ్రెస్ చేపట్టిన పాదయాత్ర ఆ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపుతోంది. అయితే, ఇది రాజకీయ యాత్ర కాదని, దేశంలో పెరుగుతున్న విద్వేషాల నుంచి ఐక్య భారతాన్ని సాధించేందుకు నిర్వహిస్తున్న యాత్ర అని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది.

గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఏర్పడకుండా..

గాల్‌బ్లాడర్.. దీన్ని తెలుగులో పిత్తాశయం అంటారు. జీర్ణవ్యవస్థలో పిత్తాశయం ఒక ముఖ్యమైన భాగం. పిత్తాశయం లివర్ కింద ఏయర్-ఆకారంలో ఉండే చిన్న అవయవం. ఆహారాన్ని జీర్ణం చేసే ప్రక్రియలో ఇది చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. లివర్‌లో ఉత్పత్తి అయ్యే.. పైత్యరసం (బైల్ జ్యూస్)ను గాల్‌బ్లాడర్ నిల్వ చేస్తుంది. అక్కడి నుంచి బైల్ డక్ట్ అనే పైప్ ద్వారా చిన్న పేగుకు సరఫరా అయ్యేలా చూస్తుంది. మనం తీసుకునే ఆహారంలో కొవ్వులూ, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే, వాటిని చిన్న చిన్న ముక్కలైపోయి జీర్ణమయ్యేలా ఈ బైల్‌జ్యూస్ చూస్తుంది. ఈ రోజుల్లో చాలామంది గాల్‌బ్లాడర్‌లో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఒక్కోసారి ఈ సమస్య క్యాన్సర్‌గా అయ్యే ప్రమాదం ఉంది.

పిత్తాశయంలో రాళ్ల సమస్యను నివారించడానికి మందులు వాడటం, లేదా ఆపరేషన్ చేయించుకోవడం మంచిదని నిపుణులు అంటున్నారు. గాల్‌బ్లాడర్ రాళ్లను తొలగించడానికి, ఈ సమస్యను నివారించడానికి లైఫ్‌స్టైల్‌లో కొన్ని మార్పులు చేసుకుని, ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ పోషకాహార నిపుణురాలు నితికా తన్వర్ అంటున్నారు.

గాల్‌బ్లాడర్‌లో రాళ్లు ఎలా వస్తాయి..

ఆహారంలో కరగకుండా మిగిలిపోయిన కొవ్వులు ఉండే... వాటిని గాల్‌బ్లాడర్ మళ్లీ స్వీకరించి, తనలో స్టోర్ చేసుకుంటుంది. కొన్నిసార్లు ఈ కొవ్వులు అక్కడే పేరుకుపోయే ప్రమాదం ఉంది. ఇవన్నీ ఒకేచోట పోగుబడి రాళ్లలా మారే ప్రమాదం ఉంది. ఈ రాళ్లు బైల్‌జ్యూస్ స్రావాలకు అడ్డుపడే ప్రమాదం ఉంది. ఇవి ఇసుక రేణువులంత సైజు నుంచి గోల్ఫ్ బాల్ అంత సైజు వరకూ ఉండొచ్చు.

ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి..

రాళ్లు ఉన్నా కూడా 75% మందిలో ఎలాంటి లక్షణాలు కనిపించవు. బైల్‌జ్యూస్ స్రావాలకు రాళ్లు అడుపడటం వల్ల.. ఈ లక్షణాలు కొన్ని నిమిషాలు, గంటలు కనిపిస్తాయి.

ఎగువ కుడి పొత్తికడుపులో నొప్పి, రొమ్ము ఎముక క్రింద ఉదరం మధ్యలో నొప్పి, భుజం బ్లేడ్‌ల మధ్య వెన్నునొప్పి, కుడి భుజం నొప్పి, వాంతులు, వికారం.

రాళ్లు ఎందుకు వస్తాయి.

మనం తీసుకునే ఆహారంలో కొవ్వులు, కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండటం దీనికి ప్రధాన కారణం. మన జీన్స్, అధికబరువు, పెయిన్‌కిల్లర్స్ ఎక్కువగా వాడటం, ప్రెగ్నెన్సీ రాకుండా మహిళలు వాడే పిల్స్ కూడా పిత్తాశయంలో రాళ్లకు కారణం అయ్యే అవకాశం ఉంది. డయాబెటిస్, జీర్ణ సమస్యలతో బాధపడే వాళ్లకు గాల్‌బ్లాడర్ స్టోన్స్ ముప్పు ఎక్కువగా ఉంటుంది.

మీల్స్ స్కిప్ చేయవద్దు..

బీజీ లైఫ్‌స్టైల్ కారణంగా.. కొంతమంది కొన్ని పూటలు భోజనం తినడం మానేస్తారు. ఇలా మీల్స్ స్కిప్ చేస్తే.. పిత్తాశయంలో ద్రవం పేరుకుపోతుంది. ఇది మీ పిత్తాశయంలో కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఇది కాలక్రమంలో.. రాళ్లుగా మారతాయి.

తృణధాన్యాలు తీసుకోండి..

తృణధాన్యాలలో ఫైబర్ మెండుగా ఉంటుంది. ఫైబర్ పైత్యరసంలో కొలెస్ట్రాల్ ద్రవ రూపంలో ఉండేలా చేస్తుంది. ఫలితంగా రాళ్లు ఏర్పడే ముప్పు తగ్గుతుంది. ఇది శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. తృణధాన్యాలు తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పిత్తాశయ రాళ్లను నివారించవచ్చు. ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మన శరీరం నుంచి పిత్తాన్ని తొలగిస్తుంది. తాజా పండ్లు, పండ్లు, కూరగాయల్లోనూ ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది.

బరువు కంట్రోల్‌లో ఉంచుకోండి..

అధిక బరువు, ఊబకాయం కారణంగానూ పిత్తాశయ రాళ్లు ఏర్పడే ముప్పు మూడు రెట్లు పెరుగుతుందని ఓ అధ్యయనం స్పష్టం చేసింది. అధిక కొవ్వు మీ పిత్తాశయాన్ని విస్తరిస్తుంది, దీని కారణంగా పిత్తాశయం సమర్థవంతంగా పనిచేయదు. అలాగే కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది, ఇది రాళ్లకు కారణమవుతుంది. కాబట్టి బరువు అదుపులో ఉంచుకోవటం మంచిది. అలాగని వేగంగా బరువు తగ్గించే ఆహార అలవాట్లతోనూ ప్రమాదమే. ఇవీ పిత్తాశయ రాళ్లకు దారితీయొచ్చు. క్రమంగా బరువు తగ్గే ప్రయత్నం చేయాలి.

వేయించిన ఆహారం తగ్గించండి..

పిత్తాశయంలో రాళ్లను నివారించడానికి వేయించిన ఆహారానికి దూరంగా ఉండటం మంచిది. వీటిలో సంతృప్త కొవ్వు ఎక్కువగా ఉంటుంది, ఇది మీ రక్త కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. కొవ్వు పదార్థాలను జీర్ణం చేయడానికి గాల్‌బ్లాడర్ ఎక్కువగా కష్టపడాలి.

థైరాయిడ్ పేషెంట్స్‌కు దివ్యౌషధం సరస్వతి ఆకులు.. !

సరస్వతి ఆకును చాలా మంది బ్రహ్మి ఆకు అని కూడా అంటారు. ఆయుర్వేదంలో దీన్ని ఎన్నో అనారోగ్యాల చికిత్సలో వాడుతూ ఉంటారు. మెదడు పనితీరు, నరాల పనితీరును మెరుగుపరచడానికి, కీళ్ల నొప్పులు, ఒత్తిడి, ఆందోళనను తగ్గించడానికి సరస్వతి ఆకు గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. బ్రహ్మి ఆకు.. థైరాయిడ్ సమస్యకు చెక్ పెట్టడానికి ఎంతగానో సహాయపడుతుందని అన్నారు.

మన శరీరంలో కొన్ని కీలకమైన గ్రంథుల్లో థైరాయిడ్ ఒకటి. ఇది టి3, టి4 అనే రెండు హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. శ్వాసవ్యవస్థ, గుండె, నాడీ, జీర్ణవ్యవస్థ, సంతానోత్పత్తి వ్యవస్థ... ఇలా చాలా వాటిపై థైరాయిడ్ హార్మోన్స్ ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా పిండం ఎదిగే సమయంలో కణాలు ఎదుగుదలకు, జీవక్రియల సమన్వయానికి సహాయపడుతుంది. థైరాయిడ్ సమస్య ఉంటే.. జీవక్రియలు సజావుగా జరగడానికి సరిపడా థైరాక్సిన్ హార్మోన్‌ను థైరాయిడ్ గ్రంథి ఉత్పత్తి చేయలేదు. హైపోథలామస్, పిట్యూటరీ, థైరాయిడ్ వ్యవస్థలలో మార్పులు రావడం వల్ల థైరాయిడ్ గ్రంథి పనితీరులో మార్పులు వచ్చి.. హైపర్ థైరాయిడిజమ్, హైపోథైరాయిడిజం వంటి సమస్యలు వస్తాయి.

హైపోథైరాయిడిజమ్..

శరీరానికి కావాల్సిన దానికంటే తక్కువ మోతాదులో థైరాయిడ్ గ్రంథి థైరాక్సిన్‌ను ఉత్పత్తి చేయడం వల్ల ఈ సమస్య వస్తుంది. టి3, టి4 హార్మోన్లు తగ్గుతాయి. టీఎస్‌హెచ్ పెరుగుతుంది. కొన్నిసార్లు ఈ సమస్య వంశపారంపర్యంగా రావచ్చు. ఈ మార్పులతో జీవక్రియ పనితీరు మందగిస్తుంది. శరీరంలో చురుకుదనం తగ్గుతుంది. బరువు పెరిగిపోతారు. చుట్టూ ఉన్న వారికి చెమటలు పడుతుంటే, ఈ సమస్య ఉన్నవారికి మాత్రం చలిగా అనిపిస్తుంది. వీటన్నింటితో పాటు మలబద్ధకం, గుండె కొట్టుకునే వేగం తగ్గడం, విపరీతమైన ఒళ్లు నొప్పులు, గోళ్లు విరిగిపోయినట్టు కనిపించడం, డిప్రెషన్.. పిల్లలు కలగకపోవడం, రక్తహీనత, నెలసరి సమయంలో రక్తస్రావం ఎక్కువ కావడం లాంటి మార్పులు కనిపిస్తాయి. హైపోథైరాయిడ్ పేషెంట్స్‌కు సరస్వతి ఆకు.. గొప్ప ఔషధంలా పని చేస్తుందని సైకోథెరపిస్ట్ ఉషానందిని అన్నారు.

సరస్వతి ఆకు గొప్ప ఔషధం..

హైపోథైరాయిడ్ పేషెంట్స్ లక్షణాలను తగ్గించడానికి సరస్వతి ఆకు సహాయపడుతుందని డాక్టర్ ఉషానందిని అన్నారు. హైపోథైరాయిడిజం కారణంగా వచ్చే మలబద్ధకాన్ని బహ్మి సరిచేస్తుంది. హైపోథైరాయిడ్‌లో ముఖం, చేతులు, కాళ్ల వాపు సమస్య ఎక్కువగా ఉంటుంది. వల్లార్ మూత్రవిసర్జనకు పనిచేస్తుంది. ఇది మూత్రవిసర్జనను పెంచి.. వాపును తగ్గిస్తుంది. సరస్వతి ఆకులో.. ఈస్ట్రోజన్ హార్మన్ బ్యాలెన్స్ చేసే గుణాలు ఉన్నాయి. హైపోథారాయిడ్ కారణంగా వచ్చే నెలసరి సమస్యలను పరిష్కరిస్తుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారికి మెదడు పనితీరు మందగిస్తుంది.ఇది ఆలోచించే సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. దీనినే బ్రెయిన్ ఫాగ్ అంటారు.

థైరాయిడ్‌కు చెక్..

బహ్మి ఆకులో జీవరసాయన పదార్థాలు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఎసిటిక్ యాసిడ్, ఎసిటమైడ్, బ్రాహ్మణ్‌సైడ్ వంటి రసాయనాలు ఉంటాయి. ఇది I4 సంశ్లేషణకు సహాయపడుతుంది. T4 సంశ్లేషణ హార్మోన్ క్రియాశీల థైరాయిడ్ హార్మోన్. ఇది రక్తంలో T4 హార్మోన్ స్థాయిని పెంచుతుంది. సరస్వతి ఆకు థైరాయిడ్ సమస్యను పరిష్కరించడానికి బ్రహ్మి ట్యాబ్లెట్స్ ఎంతగానో సహాయపడతాయని డాక్టర్ ఉషానందిని అన్నారు.

ట్యాబ్లెట్స్ ఎలా తయారు చేసుకోవాలి..?

సరస్వతి ఆకులను శుభ్రం చేసుకోండి. వీటిని మిక్సీలో వేసి పేస్ట్‌లా చేసుకోండి. ఇది గట్టిగా ఉంటే.. కొంచం నీళ్లు యాడ్ చేయండి. దీన్ని 130 గ్రాముల అంటే వేరుశెనగ సైజులో మాత్రలుగా చేసుకోండి. వీటిని నీడలో ఆరబెట్టి.. గాజు సీసాలో నిల్వ చేసుకోవాలి. దీనిని సిద్ధమారుత్వములో కుప్రమణి పరిమాణం అంటారు. వీటిని నెలకోసారి తయారు చేసుకోవచ్చు.

ఈ టాబ్లెట్ వేడి నీటిలో భోజనానికి ముందు రోజుకు మూడు సార్లు తీసుకోవాలి. రెగ్యులర్‌గా తీసుకుంటే రక్తంలో టి4 హార్మోన్ స్థాయి పెరిగి హైపోథైరాయిడ్ కంట్రోల్ అవుతుంది. మీరు థైరాయిడ్ కోసం వేరే మందులు వాడుతున్నప్పటికీ.. బ్రహ్మి మాత్రలు తీసుకుంటే.. రక్తంలో టీ 4 హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి.

ఈ లాభాలు ఉంటాయి...

ఇది తెలివితేటలు, ఏకాగ్రత , జ్ఞాపకశక్తికి కారణమయ్యే మెదడులోని హిప్పొకాంపస్ భాగంపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఈ ట్యాబ్లెట్స్ తీసుకోవడం వల్ల.. రక్తం శుద్ధి అవుతుంది. రక్త హీనత సమస్య కూడా దూరం అవుతుంది. మానసిక ఒత్తిడి, ఇతర మానసిక సమస్యలు ఉన్నవారికి ఈ ట్యాబ్లెట్స్ మేలు చేస్తాయి. రక్తంలో బ్యాడ్ కొలెస్ట్రాల్‌ను కరిగించడానికి సరస్వతి ఆకు .

చిన్న చిన్న గాయాలా.. వంటింటి పదార్థలతో నయం చేసుకోండిలా..!

ప్రతి ఒక్కరి గాయాలు అవుతుంటాయి. అయితే అవి చిన్న గాయాలైతే మనం ఇంట్లోనే చికిత్స చేసుకోవచ్చు. పెద్ద గాయాలు అయితే అస్పత్రికి వెళ్లాల్సిందే.. సాధారణంగా చిన్న గాయాలు అవుతుంటాయి. కూరగాయలు కట్ చేసేటప్పుడో.. వంట చేసేటప్పుడో.. ఏదో విధంగా గాయాలు అవుతాయి. అయితే ఈ చిన్న చిన్న గాయాలకు అస్పత్రికి వెళ్లలేరు. కానీ వాటిని నిర్లక్ష్యం చేస్తే పెద్ద గాయంగా మారే అవకాశం ఉంటుంది.

కాలిన గాయాలు అందుకే ఇంట్లో ఉన్న కొన్ని పదార్థాలతో గాయాలను తగ్గించుకోవచ్చు. అది ఎలానో ఇప్పుడు చూద్దాం.. వంట చేసేటప్పుడు మీ వేళ్లు, చేతులు కాలుతుంటాయి. అప్పుడప్పుడు వేడి నూనె మీద పడి గాయాలవుతుంటుంది. ఇలా కాలిన గాయాలు అయితే మొదటి 10 నిమిషాలు గాయం చల్లగా ఉండేలా చేసుకోండి. కానీ నీటితో కడకుండా.. ఫ్యాన్ గాలి కింద ఉంచండి. గాయాన్ని సబ్బుతో కడగాలి.

పసుపు గాయంపై శుభ్రమైన తడి గుడ్డను పెట్టండి. ఇది నొప్పి, వాపు నుంచి ఉపశమనం పొందటానికి ఉపయోగపడుతుంది. ఆ తర్వాత గాయానికి పసుపు పెట్టుకోవచ్చు. పసుపు ఒక శక్తివంతమైన యాంటిబయోటిక్ గా పని చేస్తుంది. అందుకే పసుపు ఎల్లప్పుడు వంటింట్లో తప్పకుండా ఉండేట్టు చూసుకోవాలి. పసుపులో ఉండే హీలింగ్ ఏజెంట్స్ త్వరగా నయం కావడానికి ఉపయోగపడతాయి.

కలబంద రక్తం వచ్చే చిన్న గాయాలపై పసుపు పెట్టడం చాలా ఉపయోగం ఉంటుంది. పసుపు రాయడం వల్ల ఇన్ఫెక్షన్ త్వరగా సోకదు. అలాగే గాయాలకు కలబంద బాగా పని చేస్తుంది. అందుకే కలబందను "బర్న్ ప్లాంట్" అని కూడా అంటారు. కలబందలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి.

తేనె కలబంద బ్యాక్టీరియా పెరుగుదలను నిరోధిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ మీకు కాలిన గాయాలు లేదా ఇతర గాయాలైతే స్వచ్ఛమైన కలబంద జెల్ రాసుకుంటే ఉపయోగం ఉంటుందట. తేనె రుచిగా ఉండటమే కాదు ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయ పడుతుంది. ముఖ్యంగా ఇది చిన్న చిన్న గాయాలను, మంటను నయం చేయడానికి కూడా ఉపయోగపడుతుంది.

ఈ ప్యాక్స్‌తో.. ట్యాన్ మాయం అవుతుంది..!

వాతావరణంలో మార్పులు, దుమ్ము, దూళి, నిత్యం ఎండలో తిరగాల్సి రావడం, రాత్రి పగలూ లేదా తెలియకుండా లైట్లు కాంతిలో పనిచేయాల్సి రావడం వల్ల ముఖం నిర్జీవంగా మారుతుంది. ముఖం ట్యాన్ పట్టి.. కాంతివిహీనంగా మారుతుంది. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా.. ట్యాన్ సమస్య వేధిస్తూ ఉంటుంది. ట్యాన్‌ను వదలించుకోవడానికి, ముఖాన్ని కాంతివంతంగా మార్చుకోవడానికి.. క్రీములు వాడటం, ఫేషియల్స్ చేయించుకుంటూ ఉంటారు. వీటికోసం ఎంతో డబ్బు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇంట్లో లభించే న్యాచురల్ పదార్థాలతో ఈజిగా ట్యాన్, నలుపుదనం తొలగుతుంది. అవేంటో తెలుసుకోవాలంటే..

ఉమాట, శనగపిండితో మెరిసిపోండి.. కొద్దిగా శెనగపిండి తీసుకొని అందులో తగినంత టామాట్ రసం వేసి మెత్తని పేస్ట్‌లా చేసుకోండి. కావాలనుకుంటే ఇందులో కాస్త రోజ్‌వాటర్ కూడా యాడ్ చేసుకోవచ్చు. ఈ పేస్ట్‌ను ముఖానికి, ట్యాన్ పట్టిన చోట ప్యాక్‌లా అప్లై చేసి 20 నిమిషాలు ఆరనివ్వండి. ఆ తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇది చక్కని స్క్రబ్‌లా పని చేస్తుంది. చర్మంపై పేరుకున్న మురికిని, డెడ్‌సెల్స్‌ను, టాన్‌ను తొలగిస్తుంది. నిర్జీవమైన చర్మాన్ని తిరిగి జీవంతో తాజాగా కనిపించేలా చేస్తుంది.

గులాబీలా అందంగా.. కొన్ని గులాబీ రేకులు తీసుకుని దాన్ని ముద్దలా చేసుకోండి. దానిలో పచ్చిపాలు, రోజ్‌వాటర్, తేనె, చక్కెర వేసి పేస్ట్‌లా చేసుకోండి. దీన్ని ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. దీన్ని 20 నిమిషాల పాటు ఆరనిచ్చి ఆ తర్వాత శుభ్రం చేసుకోండి. ఈ ప్యాక్ వారానికి రెండు సార్లు అప్లై చేస్తే.. టాన్ తొలగుతుంది.

బార్లీతో భలేగా.. ఒక పెద్దచెంచా.. బార్లీ గింజలను మిక్సీలో వేసి పొడిలా చేసుకోవాలి. ఈ పొడిలో కొంచెం నిమ్మరసం, తగినంత రోజ్‌వాటర్ కలిపి పేస్ట్‌లా చేసుకోండి. దీన్ని ట్యాన్ పట్టిన ప్రాంతంలో అప్లై చేసి అరగంట పాటు

ఆరనివ్వండి. ఆ తర్వతా గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేసుకుంటే.. టాన్ తొలగుతుంది.

చందనం, పెరుగు.. కొందరి చర్మం నిర్జీవంగా నల్లగా మారుతుంది. ఇలాంటివారు చందనం, పెరుగు, ముల్తానీ మట్టి కలిపి ప్యాక్ చేసుకోవాలి. అరగంటాగి గోరువెచ్చని నీళ్లతో కడిగేసుకుంటే ముఖం కాంతివంతంగా మారుతుంది.

కలబంద.. కలబంద గుజ్జు, కాఫీపొడి, టమాటా గుజ్జు.. చెంచా చొప్పున తీసుకుని, దానికి సెనరపిండి, వెన్న కలిపి పేస్ట్‌లా చేయండి. దీన్ని ట్యాన్ పట్టిన ప్రాంతంలో అప్లై చేసి.. మృదువుగా స్క్రబ్ చేయండి. దీనివల్ల టాన్ తొలగి చర్మం వన్నెలీనడమే కాదు.. మృదువుగానూ మారుతుంది.

యాపిల్.. తొక్క తీసిన యాపిల్‌ని మిక్సీలో వేసి పేస్ట్ లాగా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ఒక కప్పులో తీసుకొని అందులో ఒక టేబుల్ స్పూన్ తేనె, ఒక టేబుల్ స్పూన్ బార్లీ పిండిని కలపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను ట్యాన్ ఉన్న చోట అప్లై చేయండి. ఇలా చేసిన తర్వాత 20 నిమిషాలపాటు ఆరనివ్వండి. ఆ తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోండి. ఈ ప్యాక్ వారానికి రెండుసార్లు అప్లై చేస్తే.. ట్యాన్ తొలగి, ముఖం కాంతివంతం అవుతుంది.

ఔషధ గుణాలున్న సపోట..

ప్రతి పండు దాని సొంత, ప్రత్యేక లక్షణాలను కలిగి ఉంటుంది. ఆయా పండ్లు వాటి రుచిని బట్టి ప్రజలు ఇష్టపడుతుంటారు. అలాంటి పండులో సపోట కూడా ఒకటి. ఈ పండు ప్రత్యేకమైన తీపిని కలిగి ఉంటుంది. అనేక గుణాలను కలిగి ఉంటుంది. ఇది చాలా ఆరోగ్యకరమైనది. మిమ్మల్ని ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. ఈ పండు మాత్రమే కాదు, దాని చెట్టులోని వివిధ భాగాలను కూడా ఆరోగ్య సంబంధిత సమస్యలను నివారించడానికి ఉపయోగిస్తారు. చిన్న పండు ప్రయోజనాలు తెలిస్తే నోరెళ్ల బెడతారు. సపోటలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. మీ చర్మం, జుట్టుకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

1. సపోట మీ జుట్టుకు చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. మీ ఆహారంలో చేర్చుకోవటం ద్వారా మీ జుట్టు పెరుగుదల మెరుగుపడుతుంది. జుట్టు మృదువుగా మారుతుంది. దీని గింజల నుండి తీసిన నూనెను మీ తలపై అప్లై చేయడం వల్ల మీ జుట్టు మృదువుగా మారుతుంది. ఈ పద్ధతి చుండ్రును నివారించడంలో ప్రభావవంతంగా ఉంటుంది.

2. జలుబు- ఫ్లూ నివారణ: ముక్కు, శ్వాసనాళాల నుండి శ్లేష్మం తొలగించడం ద్వారా ఛాతీ బిగుతు, దీర్ఘకాలిక కఫం నుండి ఉపశమనం పొందడంలో సపోట సహాయపడుతుంది. అలాగే దగ్గు జలుబులను దూరం చేస్తుంది.

3. చర్మానికి మేలు చేస్తుంది: సపోటలో ఉండే విటమిన్ ఇ, ఎ, సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. ఇందులో ఉండే మాయిశ్చరైజింగ్ గుణాలు చర్మం పొడిబారకుండా చేస్తుంది. ముఖంపై వచ్చే ముడతలు వయసు పెరగడానికి సంకేతంగా భావిస్తారు. ఈ కారణంగా చాలా మంది ప్రజలు యాంటీ ఏజింగ్ క్రీమ్‌లను ఉపయోగిస్తారు. ఇవి ఖరీదైన చికిత్స. ఇంటి నివారణ చర్యల్లో భాగంగా..సపోటాలో ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఎందుకంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్ ప్రభావాలు, పాలీఫెనాల్, ఫ్లేవనాయిడ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇది ముడతలను తగ్గించడంలో సహాయపడుతుంది

4. ఎముకలు బలంగా ఉంటాయి: కాల్షియం, ఫాస్ఫరస్, ఇనుము బలమైన ఎముకలకు అత్యంత ముఖ్యమైన పోషకాలలో ముఖ్యమైనవి. ఈ మూడు పోషకాలు సపోటాలో ఉంటాయి. దీనితో పాటు సపోటాలో ఉండే మాంగనీస్, జింక్, కాల్షియం కూడా వృద్ధాప్యం వల్ల వచ్చే ఎముకల సమస్యల నుండి ఉపశమనం పొందుతాయి.

5. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: సపోటాతో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి వ్యాధి నిరోధక శక్తిని పెంచి బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది.

6. గర్భిణి స్త్రీలకు మేలు చేస్తుంది.. గర్భధారణ సమయంలో సపోటా వినియోగం ప్రయోజనకరంగా ఉంటుంది. ఎందుకంటే కార్బోహైడ్రేట్లు, సహజ చక్కెరలు, విటమిన్ సి వంటి అనేక ముఖ్యమైన పోషకాలు తల్లి పెరిగేదానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. సపోటాలో ఐరన్, ఫోలేట్ వంటి పోషకాలు గర్భధారణ సమయంలో రక్తహీనత ప్రమాదాన్ని నివారిస్తాయి.

7. జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది.. ఈ రోజుల్లో అజీర్ణం, మలబద్ధకం ఫిర్యాదులు సర్వసాధారణం. తక్కువ మొత్తంలో ఫైబర్ దానిని నయం చేయడంలో ప్రభావవంతంగా ఉంటుంది.

8. త్వరితశక్తిని పొందుతుంది: సపోటా పండు మంచి శక్తి వనరుగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా ఇందులో ఉండే కార్బోహైడ్రేట్ మీ శరీరానికి శక్తిని అందిస్తుంది. సపోటాలో సుక్రోజ్, ఫ్రక్టోజ్ అనే సహజ చక్కెరలు ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. సపోటా షేక్స్ పిల్లలకు మరింత ఆరోగ్యకరం.

9. దంతాలకు మేలు చేస్తుంది మీ దంతాలలో కుహరం ఉంటే,సపోటా మీకు సహాయం చేస్తుంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇది హానికరమైన బ్యాక్టీరియాతో పోరాడటానికి, నిరోధించడానికి సహాయపడుతుంది. సపోటాలో ఉండే రబ్బరు పాలు ఉపయోగించి దంతాలలోని కావిటీలను తొలగించవచ్చు. ఇది ఒక రకమైన గమ.

10. కిడ్నీలో రాళ్లకు మేలు చేస్తుంది మీరు మీ రోజువారీ జీవితంలో ఒకే రకమైన ఆహారం తీసుకుంటూ, కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడుతున్నట్లయితే, మీరు ఈ సమస్య నుండి సపోటాతో పరిష్కారాన్ని పొందవచ్చు. మూత్రపిండాల్లో రాళ్లను పదిలించుకోవడానికి లేదా లక్షణాలను తగ్గించడానికి, విత్తనాలను మెత్తగా నూరి నీటితో తినండి. ఎందుకంటే ఇది మూత్రవిసర్జన లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది మూత్రం ద్వారా మూత్రపిండాల్లో రాళ్లను బయటకు పంపడానికి సహాయపడుతుంది.

11. క్యాన్సర్ నివారణ.. సపోటాలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నట్లు గుర్తించారు. ఒక పరిశోధన ప్రకారం, తక్కువ తినేగి జీవితకాలం 3 రెట్లు ఎక్కువ. అలాగే, కణితి పెరుగుదల రేటు నెమ్మదించినట్లుగా తేలింది. కానీ క్యాన్సర్, ప్రాణాంతక వ్యాధికి దాని చికిత్స కోసం వైద్యుడిని సంప్రదించడం అవసరం అని గుర్తుంచుకోండి, ఎందుకంటే ఇంటి నివారణల కంటే డాక్టర్ సలహా మరింత ఉపయోగకరంగా ఉంటుంది.

12. మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది.. సపోటా మీ మనస్సును ప్రశాంతంగా ఉంచుతుంది. ఎందుకంటే ఇది మెదడులోని నరాలను శాంతింపజేస్తుంది.కొద్ది మొత్తంలో ఐరన్ మెదడుకు తగినంత ఆక్సిజన్‌ను అందించడంలో సహాయపడుతుంది.

13. రక్తపోటును నియంత్రిస్తుంది.. సపోటాలో మెగ్నీషియం మీ సిరల్లో రక్తం, స్థిరమైన ప్రవాహాన్ని నిర్వహిస్తుంది. పొటాషియం రక్తపోటు నియంత్రణలో సహాయపడుతుంది. దీన్ని నీటిలో వేసి మరిగించి తాగితే రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది.

14. బరువు నియంత్రణలో సహాయాలు.. శారీరక శ్రమ లేకపోవడం, బరువు పెరగడం, అటువంటి పరిస్థితిలో సపోటా మీకు సహాయకరంగా ఉంటుంది. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ ఫుడ్ సైన్స్ అండ్ న్యూట్రిషన్ ప్రకారం, చికు గ్యాస్ట్రిక్ ఎంజైమ్‌ల స్రావాన్ని నియంత్రిస్తుంది. ఇది మీ జీవక్రియను అదుపులో ఉంచుతుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ కారణంగా, మీ ఆకలి కూడా అదుపులో ఉంటుంది.

గ్రంథాలయం ప్రారంభించిన పళ్ళ అప్పారావు

పరవాడ, (విశాఖ సమాచారమ్): పెదముసిడివాడ పంచాయతీ పరిధి గండివానిపాలెం గ్రామంలో ఏకలవ్య గ్రంథాలయంను సర్పంచ్ పళ్ళ నాగమణి తనయుడు వైకాపా నాయకుడు పళ్ళ అప్పారావు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఓమ్మి వెంకటరావు ,గ్రామ అధ్యక్షులు కలవలపల్లి సత్యనారాయణ, వైఎస్ఆర్సీపి కన్వీనర్ నందవరపు శ్రీను, గ్రామ పెద్దలు కరణం చిన్నారావు,మాటూరి అర్జున్ రావు వార్డు సభ్యులు బొబ్బరి శ్రీను, యదల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లే సృష్టికి మూలం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆడపిల్లల వల్లనే సమాజం వృద్ధి చెందుతున్నదని, వారిని కడుపులోనే అంతం చేయడం హీనమైన చర్యగా అవగాహన కల్పించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. జ. చిన్నకృష్ణ పిలుపు నిచ్చారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పి.సి. అండ్ పి.ఎన్.డి.టి. సమావేశంలో ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్షలు చేసిన వారికి మొదటి తప్పుకు 3 సం.లు జైలుశిక్ష, రూ.10 వేలు జరిమానా మరల తప్పు చేస్తే 5 సం.లు జైలు రూ.50 వేల నుండి లక్ష వరకు జరిమానాతో పాటు వైద్య ధృవీకరణ పత్రం రద్దు చేయబడుతుందన్నారు. స్కానింగ్ సెంటర్ లపై నిఘా పెట్టాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.అడిషనల్ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ లింగనిర్ధారణ పరీక్ష చేసినవారు, చేయించుకున్నవారు ప్రోత్సహించిన వారు కూడా శిక్షార్హులని చెప్పారు.

లింగనిర్ధారణ పరీక్షలద్వారా ఆడపిల్లని తెలిసి గర్భస్రావం చేయించిన సమాచారం తెలిస్తే 102, 104 టోల్ ఫ్రీ నంబరుకు లేదా ఆన్లైన్ (గ్రీవియస్) (pcpndt.ap.gov.in) ద్వారా తెలియజేయాలన్నారు. ఫిర్యాదు చేసినవారి సమాచారం గోప్యంగా ఉంచుతామన్నారు. అనకాపల్లి డివిజన్లో అనుమతి పొందిన 37 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఎఎన్ఎమ్, ఆశా గృహ సందర్శనాల ద్వారా ఆడపిల్ల సంరక్షణ ప్రాముఖ్యతను ప్రచారం చెయ్యాలని, గర్భవతికి అత్త మామలకు అవగాహన కల్పించాలన్నారు.

ఈ సమావేశంలో ఏపీపీ వి.రాజరాజేశ్వరి వైద్య విధాన పరిషత్ డాక్టర్ విజయ శంకర్, డిఎంఈఓ రూన్సీ రాణి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అన్నపూర్ణ, మైథిలీ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితి దయనీయంగా మారింది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీని జగన్ రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై ఘాటుగా విమర్శలు చేశారు. ఇక విలీనం పేరుతో స్కూల్ సంఖ్యను తగ్గించి ఉపాధ్యాయ నియమాకాలు చేపట్టకుండా ఉన్న టీచర్లతోనే సరిపెడుతుందని, దీనివల్ల అటు విద్యార్థులు ఇటు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ పరిస్థితుల్లో రేపటి పౌరులకు నాణ్యమైన విద్యను ఎలా సమకూర్చుదని ప్రభుత్వంపై వెంకటరావు మండిపడ్డారు. రాష్ట్రలో విద్యారంగ పరిస్థితి దయనీయంగా మారిందని ప్రభుత్వ పనితీరుకు తగ్గట్టుగానే చదువులో నాణ్యత నేల బారుగా మారిందని, విద్యారంగానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని ఆర్భాటపు ప్రకటనలు ఇస్తున్న క్షేత్రస్థాయిలో విద్యార్థుల సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు లేవని కొన్ని గ్రామాల్లో శిథిలమైన పాఠశాలలో బోధన చేస్తున్నారని నాడు-నేడు కింద దళితవాడల్లో నూతన పాఠశాల భవన నిర్మాణాలు కేవలం కాగితాలకే పరిమితం కావడంతో విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంకటరావు వ్యాఖ్యానించారు. ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో పూర్తిగా ప్రభుత్వ పాఠశాలల పైనే ఆధారపడి ఉన్నారని, త్రాగునీటి సౌకర్యం లేకపోవడం మరుగుదొడ్లు సమస్య, క్రీడా ప్రాంగణగణాలకు స్థలం కొరత, ప్రహరీలు లేక భద్రత సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఏది ఏమైనా విద్య వ్యవస్థను వైసిపి ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని వెంకటరావు ఘాటుగా విమర్శలు చేశారు. ఈ ఏడాది నూతన జాతీయ విద్యా విధానం పేరుతో పాఠశాలలను మూసివేసి విద్యార్థులను రోడ్డున పడేసిన జగన్ రెడ్డి పాఠశాల విద్యను నాశనం చేశారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి నేడు అందుకు విరుద్ధంగా ఏకోపాధ్యాయ పాఠశాలలను అమలు చేస్తుందని, నీతి ఆయోగ్ నివేదిక ప్రకారము నాణ్యమైన విద్యలో టిడిపి హయాంలో 3 స్థానంలో ఉంటే దానిని నేడు వైసీపీ ప్రభుత్వం 19వ స్థానానికి దిగజార్చారని,రాష్ట్రవ్యాప్తంగా 1160 ప్రభుత్వ పాఠశాలల స్థలాల్లో నైతు భరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం సమంజసం కాదని హైకోర్టు చెప్పిన పట్టించుకోలేదని, ఇక ఆంగ్లం మోజులో మాతృభాషకు తూట్లు పొడుస్తున్నారని వెంకటరావు మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలో 39,008 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రాథమికోన్నత పాఠశాలలో 11,888 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మొత్తంగా 50,896 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని రాష్ట్రంలో ఎటువంటి ఉపాధ్యాయ నియామకాలు జరగకపోవడం వల్ల నాణ్యమైన విద్యను విద్యార్థులు ఆభ్యసించ లేకపోతున్నారని, నష్టపోతున్నారని, కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిందని ఉపాధ్యాయ నియమకాలు ప్రభుత్వం చేపట్టకపోవడం వల్ల ఏకోపాధ్యాయ పాఠశాలల సంఖ్య పెరిగిపోతున్నాయని వెంకటరావు అన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్పు ఎగ్గొట్టి అమ్మ ఒడి పేరుతో 84 లక్షల మంది విద్యార్థులు ఉంటే కేవలం 44 లక్షల మంది విద్యార్థులకు ఇచ్చి తక్కిన వారికి నమ్మకద్రోహం చేశారని, అమ్మ ఒడి 15000 నుండి 13000 కుదించి తల్లిదండ్రులను మోసం చేశారని,ఎయిడెడ్ విద్యాసంస్థల పరిధిలోని ఆస్తులు, భూములు స్వాధీనం చేసుకుని 90 శాతం మందికి బడుగు బలహీన వర్గాల విద్యార్థులను రోడ్డున పడవేశారని దీని మూలంగా ప్రభుత్వ పాఠశాల నుండి ప్రైవేటు పాఠశాలకు 6 లక్షల మంది విద్యార్థులు తరలి వెళ్లిపోయారని మొత్తానికి వైసీపీ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేసిందని వెంకటరావు మండిపడ్డారు.

రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలంలోని శంకరం వద్దనున్న ప్రసిద్ధ బొద్దారామం బొజ్జన్నకొండ వద్ద రాష్ట్ర విశ్వబ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం శనివారం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్వబ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతురావు, ప్రధాన కార్యదర్శి దువ్వూరు నరసింహా చారి, మహిళా అధ్యక్షురాలు అంగలకుర్తి సుశీల, హాజరై అనకాపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు... జిల్లా అధ్యక్షుడిగా దిమిలి రాజేష్, ప్రధానకార్యదర్శి గొనుగులబాబ్జి,. కార్యదర్శిగా నరవ శ్రీను, సంయుక్త కార్యదర్శిగా ఒంపోలు బుజ్జి, ఉపాధ్యక్షులుగా దిమిలి రమేష్, జిల్లా కన్వీనర్ గా కోలాంటి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్గా బెల్లకుర్తి నాగేశ్వరరావు యువజన అధ్యక్షునిగా కొమ్మోజు మాణిక్యం, సలహా కమిటీ చైర్మన్ గా కాకినాడ సిద్ధయ్య క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా గొనుగుల రమణ, మహిళా అధ్యక్షురాలుగా దిమిలి జయలక్ష్మి యాకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరియు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొని వారిని సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో బ్రహ్మంగారి మటంలో మాపై ఎన్నో వరాల జల్లు కురిపించారని గుర్తు చేశారు, వాటిని త్వరత గతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు, రాజకీయంగా గుర్తింపు లేని విశ్వబ్రాహ్మణులకు, రానున్న శాసనమండలి లో స్థానం కల్పించాలని కోరారు, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న 218 జీవోను సవరించి మా స్వర్ణకారులు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు, రాష్ట్రంలో ఉన్న ప్రతి నియోజకవర్గంలో 10 వేల నుంచి 15 వేల మధ్యలో విశ్వబ్రాహ్మణులు ఉన్నారని వెల్లడించారు,.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

అనకాపల్లి జిల్లా నియోజకవర్గ కన్వీనర్లు

అనకాపల్లి నియోజకవర్గ కన్వీనర్ గా బిల్లకుర్తి సత్యనారాయణ, చోడవరం నియోజవర్గం చుక్క వెంకట పతి రాజు, పెందుర్తి నియోజకవర్గం అప్పల బత్తుల తాతాజీ, మాడుగుల నియోజవర్గంపూడి శ్రీనివాస్, పాయకరావు పేట నియోజవర్గం దార్ల శ్రీనివాస్, నర్సీపట్నం నియోజకవర్గం మారోజు దుర్గారావు ,ఎలమంచిలి నియోజకవర్గ తూరిభట్ల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

చిన్న మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి చర్చలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో చిన్న మధ్య తరహా పరిశ్రమల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ(డి ఐ ఈ పి సి) సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా చిన్న చిన్న సమస్యలు ఉంటే వాటిని తక్షణం పరిష్కరించాలన్నారు. అచ్యుతాపురం ఇండస్ట్రియల్ అసోసియేషన్ వారికి ఆసుపత్రి నిర్మాణం నిమిత్తం ఒక ఎకరా స్థలాన్ని వెంటనే మంజూరు చేయాలని చెప్పారు. ఆసుపత్రిని వారే నిర్మించి నిర్వహించుకుంటారని తెలిపారు. పరిశ్రమలకు రావలసిన రాయితీలను త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని వీలైనంత త్వరలో వారికి స్థలాలను ఇవ్వాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పి వెంకటరమణ జి ఎం డి ఐ సి శ్రీధర్, జెడ్.ఎం. ఏపీజెఐసీ కే త్రినాథ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ సురేష్ విద్యుత్ శాఖ ఈ ఈ కే.రమణమూర్తి ఎల్ డి ఎం సత్యనారాయణ, పిసిఐ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు జిల్లా పంచాయతీ అధికారి శిరీష రాణి తదితరులు పాల్గొన్నారు.

గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులతో అనకాపల్లి ప్రజలు సుభిక్షంగా ఉండాలి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెంలో కొలువై ఉన్న గౌరీ పరమేశ్వరుల మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు మంత్రి అమర్నాథ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా అత్యంత భక్తిశ్రద్ధలతో ఇక్కడ గౌరీ పరమేశ్వరుల ఉత్సవాల నిర్వహించడం ముదావహమని అన్నారు. ఈ ఉత్సవానికి తరలివచ్చే లక్షలాదిమంది భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వపరంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఉత్సవాలు సజావుగా జరిగేందుకు కమిటీ సభ్యులు చక్కని ఏర్పాట్లు చేశారని మంత్రి అభినందించారు . గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులతో అనకాపల్లి ప్రజలు ఆష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, డాక్టర్ రామమూర్తి, కొణతాల మురళీ కృష్ణ, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, 83వ వార్డు ఇంచార్జ్ జాజుల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు, పొలమర శెట్టి మురళి కృష్ణ,పేతకర శెట్టి జగన్మోహన్ రావు, ఆళ్ళ నాగేశ్వరరావు,సకల గోవింద్, మూసూరు శ్రీను, కలగా గుస్సయ్య నాయుడు, మలసాల కిషోర్, గొల్లవిల్లి శ్రీనివాసరావు, కొణతాల కృష్ణంరాజు,కే ఎం నాయుడు,కర్రి రుద్రి నాయుడు, వేగి త్రినాథ్, బుద్ధ రాజు, కంద్రేగుల రాము,మారిశెట్టి శ్రీనివాసరావు,పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్యదేవునికి మంత్రి అమర్నాథ్ ప్రత్యేక పూజలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని అనకాపల్లి సమీపంలోని రాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శనివారం దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ కొణతాల బాబూరావు మంత్రి అమర్నాథ్ కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. సూర్యనారాయణమూర్తికి అమర్నాథ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు అమర్నాథ్ కు తీర్థ ప్రసాదాలు, స్వామి వారి ప్రతిమను అందజేశారు. మంత్రి అమర్నాథ్ తో పాటు అనకాపల్లి పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు, కశింకోట ఎంపీపీ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు, డాక్టర్ రామ్మూర్తి, యువజన విభాగం అధ్యక్షుడు జాజుల రమేష్, జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు, కశింకోట మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి శ్రీనివాసరావు, మలసాల కిషోర్, ఆళ్ల నాగేశ్వరరావు,విలీన గ్రామాల నాయకులు గొల్లవిల్లి నరసింగరావు, గొల్లవిల్లి చిరంజివి తదితరులు ఉన్నారు.

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు

శ్రీ మాత్రే నమః
పరమగురువుల దివ్యాశీస్సులతో

కంచి పరమాచార్య శ్రీశ్రీశ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి మహస్వామి వారు | ప్రస్తుత శ్రీశ్రీశ్రీ 1011 బ్రహ్మశ్రీ రాఘవాచార్ గారు | మాస్టర్ సి.వి.పి. గారు | మాస్టర్ ఐ.వి. గారు | మాస్టర్ ఎమ్.ఎస్.ఎల్. రావు గారు

శ్రీ శక్తి పంచాయతన యోగ పూర్వక
సౌందర్యలహరి ప్రవచన మహోత్సవములు

ABC పార్క్, (వేంకటేశ్వరస్వామి దేవాలయం ప్రక్కన), సెక్టార్-6, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

సమన్వయ సరస్వతి, వాగ్దేవీ వరపుత్ర, వాచస్పతి
"బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ" గారిచే

తేది: 04-02-2023 నుండి తేది 12-02-2023 వరకు

ప్రతిరోజు సాయంత్రం గం॥ 6.30 నుండి గం॥ 8.30 వరకు
"సౌందర్యలహరి ప్రవచనములు" నిర్వహించబడును
ప్రతిరోజు సాయంత్రం 5.30 నుండి 6.15 వరకు "సాంస్కృతిక కార్యక్రమములు" జరుగును.

గమనిక : ప్రతిరోజు ఉదయం 8.00 గం॥ల నుండి
మధ్యాహ్నం 1.00 వరకు విశేష పూజా కార్యక్రమములు నిర్వహింపబడును.
వేదిక : భద్రం కమ్యూనిటీ హాల్, సెక్టర్-6, ఎమ్.వి.పి. కాలనీ, విశాఖపట్నం.

04-02-2023 శనివారం	యాగశాల ప్రవేశం, ఋత్విక్ వరణం
05-02-2023 ఆదివారం	పుత్రకామేష్టి హవనము
06-02-2023 సోమవారం	సామూహిక శ్రీ రామ దేవుని వ్రతాలు
07-02-2023 మంగళవారం	శ్రీ హనుమత్ పూజ
08-02-2023 బుధవారం	సామూహిక శ్రీ సత్యనారాయణ వ్రతాలు
09-02-2023 గురువారం	సౌందర్యలహరి శీర్షపారాయణతో కూడిన కుంకుమార్చనలు, సామూహిక ఉపనయనములు.
10-02-2023 శుక్రవారం	శ్రీ లలితా సహస్రనామ సామూహిక కుంకుమార్చనలు
11-02-2023 స్థిరవారం	సామూహిక స్థిరవార శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వ్రతాలు
12-02-2023 ఆదివారం	"మహా పూర్ణాహుతి"

ఇట్లు
శ్రీ కందాళ వేంకటసత్యత్మామ్
శ్రీమతి అరుణా గాయత్రి సెల్: 9160885953
శ్రీమాత భక్త బృందం, విశాఖపట్నం.

విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడితే ఉత్తమ ఫలితాలు సాధించగలరు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): విద్యార్థి దశలో పరీక్షల పట్ల ఉండే భయాన్ని పారదోలేందుకు మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా పిలుపునిచ్చారు. ది సైన్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన "పి లవ్ ఎగ్జామ్స్" అనే కార్యక్రమాన్ని కలెక్టర్ శనివారం తన కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సహజంగా విద్యార్థుల్లో పరీక్షల పట్ల భయం ఏర్పడుతుందని ది సైన్ సంస్థ ద్వారా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేయడం అభినందనీయం అన్నారు. ది సైన్ అర్గనైజర్ సాయి ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించే ఉద్దేశ్యంతో సైన్ టీమ్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పరీక్షల సమయం సమీపిస్తున్నందున విద్యాలయాలలో ఈ క్యాంపెయిన్ నిర్వహించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు తమవంతు కృషి చేస్తున్నామని తెలియజేశారు. క్యాంపెయిన్ నిర్వహణకు అనుమతినిచ్చినందుకు కలెక్టర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సైన్ సభ్యులు ధృవీణ, స్వాతి, భవ్యశ్రీ, స్రవంతి, జాఫర్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఘనంగా రథసప్తమి వేడుకలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగా కేంద్రం లో శనివారం రథసప్తమిని ఘనంగా నిర్వహించారు. విభాగలో సూర్యహారతి, ఆదిత్య హృదయం పఠించారు. ముందుగా సూర్యభగవానుడికి పూజా కార్యక్రమంతో వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు సూర్య నమస్కారాలను మంత్రపూర్వకంగా సాధన చేశారు. సూర్యునికి, మానవుకుని ఉన్న సంబంధాన్ని యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్ వివరించారు. సూర్య జయంతిగా కూడా దీనిని జరుపకుంటామని ఆయన తెలిపారు. యోగ ఆసన, క్రియలను అనుసంధానం చేస్తూ సాధన చేయాలని సూచించారు. సాగరతీరంలో సువిశాలమైన ప్రకృతి ప్రాంగణంలో ఏయూ యోగ కేంద్రం అందరికీ సేవలు అందిస్తుందన్నారు. నిపుణులైన యోగ అధ్యాపకుల పర్యవేక్షణలో కోర్సులను నిర్వహిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యోగాను అందరూ సాధన చేస్తూ, ఆరోగ్యాన్ని పొందాలన్నారు.

యోగ సాధనలో సూర్య భగవానుడికి, సూర్య నమస్కారాలకు ఉన్న ప్రాధాన్యత, ప్రాముఖ్యతలను విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు వివరించారు. సూర్య గమనాన్ని తెలియజేసే పండుగగా దీనిని జరుపుకోవడం జరుగుతుందన్నారు. డాక్టర్ విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ మన శరీరానికి అవసరమైన విటమిన్ డి కేవలం సూర్య భగవానుడి నుంచి వస్తుందన్నారు.

అనంతరం చిన్నారులు ప్రదర్శించిన యోగా పిరమిడ్ చిన్నారుల ప్రతిభకు నిదర్శనంగా నిలచాయి.విభాగ విద్యార్థిని బి.యామిని అత్యంత క్లిష్టమైన ఓంకార ఆసన, పూర్ణ శలభాశన, పద్మబకాసనం, గండబేరుండాసనం, త్రివిక్రమాసనం ఆసనాలను అలవోకగా ప్రదర్శించి అందరి మన్ననలు అందుకున్నారు. అనంతరం సూర్యునికి ఉసిరి కాయలో నేతి దీపాలు వెలిగించి నివేదన చేసారు. అనంతరం ధ్యానం సాధన చేసారు. కార్యక్రమంలో విభాగ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొని యోగ సాధన

ఆర్టీసీని తొంగోపెట్టేశారు...?

కాలం చెల్లిన బస్సులు తో అవస్థలు

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మన్యం జిల్లాలో ఆర్టీసీని తొంగోపెట్టేసారని జనసేన పార్టీ నాయకులు అన్నారు. శనివారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో సంబంధిత అధికారితో ఆ పార్టీ నాయకులు గొర్లి చంటి, వంగల దాలినాయుడు, రాజాన రాంబాబు, మండల శరత్ కుమార్, సిరిపురం గౌరీ శంకర్ తదితరులు ఆర్టీసీ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో ఆర్టీసీ సేవలు సక్రమంగా అందకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముఖ్యంగా పార్వతీపురం నుండి విశాఖ, విజయనగరం రాకపోకలు సాగించేందుకు అవసరమైన బస్ సర్వీసులు నడపలేన్నారు. ఎక్స్ట్రాస్ బస్సులు వేయాలన్నారు. ఉన్న డొక్కు బస్సులకు లగ్గరీ పేరుతో దోపిడీ చేస్తున్నారన్నారు. జిల్లాలో సరిపడా బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్న డొక్కు బస్సులు ఎక్కడ ఆగిపోతాయో తెలియని పరిస్థితి అన్నారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తించాలన్నారు. మెకానిక్కులు లేక స్పేర్ పార్టు దొరకక నిర్వహణ లోపంతో ఆర్టీసీని దీనస్థితికి చేర్చారన్నారు. డ్రైవర్లు, మెకానికులు కొరత వేధిస్తోందన్నారు. నైట్ హాల్ట్ బస్సులు లేక, విద్యార్థులకు సకాలంలో బస్సులు రాక అవస్థలు పడుతున్నారన్నారు. సిబ్బందికి ఆరు నెలలుగా ఓటీలు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. ముఖ్యంగా ఆర్టీసీ కాంప్లెక్స్ క్లీనింగ్, లేక లైట్లు, ఫ్యాన్లు లేక తాగునీటి కొరతతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాత్రి సమయాల్లో డిపోలో లైట్లు లేకపోవడంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందన్నారు. ఇప్పటికే గ్రామాలకు ఆర్టీసీ సేవలు ఇవ్వకపోవడంతో ప్రజలు ఆటోలకు అలవాటు పడ్డారన్నారు అలాగే విజయవాడ, విశాఖ తదితర ప్రాంతాలకు బస్ సర్వీసులు లేకపోవడంతో ఇప్పుడు ప్రైవేట్ బస్సులు ప్రవేశించాయన్నారు. తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం కార్యాలయ అధికారి జి త్రినాథ రావుకు వినతి పత్రాన్ని అందజేశారు.

నృత్య కళాకారిణి.. మణి కి జాతీయ సంక్రాంతి పురస్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాకినాడ జిల్లా సీతారామపురం గ్రామానికి చెందిన(వెంకట సుబ్రహ్మణ్యేశ్వరి). మణి కి సామాజిక సేవ డాన్స్ నృత్యం కలలు విభాగంలో జాతీయ సంక్రాంతి పురస్కారం లభించింది . చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ దోమల చిన్నారావు ఈ జాతీయ అవార్డులను పలు విభాగాల వారిని ఎంపిక చేసి అది అందజేశారు..

నగరంలో స్థానిక పౌర గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన .. జాతీయ పురస్కార కార్యక్రమంలో.. ముఖ్య అతిథిగా హాజరైన జీవీఎంసీ జోనల్ కమిషనర్ ఆర్ జి వి కృష్ణ... మరియు దోమల చిన్నారావు చేతులు మీదుగా... ఈ జాతీయ అవార్డును కలల విభాగంలో.. సామాజిక సేవ విభాగంలో మణికి... అవార్డును అందజేశారు... పలు పలు విభాగాలలో సామాజిక సేవా కలలు అంశాలను బట్టి ప్రధానం చేశారని. ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాన్ని చేపట్టిన దోమల చిన్నారావుని పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందించారు... ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ సినీ నటులు రవితేజ... ప్రోగ్రాం ఆర్గనైజర్ బంగారు రాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు.

సూర్యాపేటలో ఘనంగా రథసప్తమి వేడుకలు

● అంగరంగ వైభవంగా సూర్య భగవాన్ కి కళ్యాణ మహోత్సవం. ● వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ● ప్రత్యేకంగా యోగాసనాలు కార్యక్రమం

పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ సూర్య భగవానుని సూర్యా పీఠం ఆలయంలో రథసప్తమి వేడుకలు శనివారం సూర్యా పీఠం నిర్వాహకులు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి ఆధ్వర్యంలో ఘనంగా రథసప్తమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య భగవానునికి సూర్యా పీఠం ప్రాంగణంలో మాగాపేల శ్రీ సూర్య వైభవముల నిర్వహణ, సౌర దీక్ష సూర్య నమస్కారములు సౌర హోమ సందర్శన హోమములు వివిధ కార్యక్రమాల్లో ఈ పర్వదినం నాడు విశేష అర్చనలు నిర్వహించారు. మాఘ ఏల కార్యక్రమాల్లో శివ కేశవ కళ్యాణోత్సవము, శ్రీ సూర్య భగవానుని కల్యాణోత్సవం కడు రమ్యంగా నిర్వహించారు. ఇందులో భాగంగా సహస్ర దీపాలంకరణ, ఉంజెల్, పూలంగి సేవలు నిర్వహించారు. అలాగే సహస్ర కలసాభిషేకం, విశ్వశాంతి యజ్ఞం, పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో శ్రీ బ్రహ్మశ్రీ సద్గురు కృష్ణయాజి ఆశీస్సులతో నిర్వహించామని సూర్యాపేట నిర్వాహకులు బ్రహ్మశ్రీ వేమకోటి నరహరి శాస్త్రి పీఠాధిపతులు తెలియజేశారు. అలాగే సూర్యాపేటలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కూడా ప్రతికరంగా స్వామి సూర్యాపేట పీఠాధిపతులు నిర్వహించారు. ఇందులో భాగంగా దీపాలంకరణ సేవ కళ్యాణం ఉత్సవాలు నిర్వహించారు. తులత చతుర్వేద కలశారాధన అనంతరం సకల దేవ తా మంత్ర అవాహనం విష్ణు పరివార దేవత అరాధనలు జరిపించారు. వివాహ వేదికను అలంకరించి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి మూర్తులలో ఏం సేపు చేశారు. సౌర దీక్షలో భాగంగా ఆదిత్య పంచాయతన క్షీర అభిషేకం, నమస్కారములు సౌర మంత్ర హోమములు సౌర యాగశాలలో నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా మహిళలు క్యూలైన్లలో బారులు తీరి సూర్యపేట ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబళ్లను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేమకోటి వినేకానందు పలువురు పీఠాధిపతుల మంత్రోచ్ఛారణ నడుమ భక్తులతో సామూహిక స్తోత్ర పారాయణములలో చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు విచ్చేసి సూర్య భగవానుని దర్శించుకుని తీర్థప్రసాదాలను పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పీఠంలో భాగంగా యోగ ఆసనాల్లో కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగాసనాల్లో బ్రహ్మర్షి వేమకోటి నరహరి శాస్త్రి దంపతులు, రెడ్ క్రాస్ జిల్లా సొసైటీ అధ్యక్షులు శ్రీ మంచుపల్లి శ్రీరాములు మాస్టారు పలువురు పెద్దలు ప్రముఖులు రాజకీయ నాయకులు యోగాసనాలు తిలకించి సూర్య భగవాన్ ని దర్శించుకున్నారు.

30 నుండి స్పర్శ కుష్టు వ్యాధి పై ప్రచారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఈనెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13 వరకు జాతీయ కుష్టు నివారణ కార్యక్రమం కింద అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలను తెలియజేయాలన్నారు. ఏ విధంగా వ్యాపించే అవకాశం ఉన్నదో తెలియజేయాలని వ్యాధి సోకిన తర్వాత ఎలా గుర్తించాలి లక్షణాలు కనిపించడానికి ఎంత సమయం పట్టవచ్చు అనే విషయాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఈ విషయమై విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఎ హేమంత్, అదనపు డిఎం అండ్ హెచ్ ఓ బి శారదాబాయి డి ఎల్ డి వో మంజులవాని బీఎమ్ఓ డాక్టర్ సి కిషోర్ కుమార్ బీహెచ్ఈవో అఫ్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

SRI SANKARAMATHAM, VISAKHAPATNAM.

INVITATION

Srirasthu Subhamasthu Avignamasthu

Sri Chandra Mouleeswaraya Namaha

JAYA JAYA SANKARA HARA HARA SANKARA

Sri Sankara Bhagavat Paadaachaarya Paramparaagata Moolamnaaya Sarvagnyapeetha

Sri Kanchi kamakoti Pithadheeswarulu Jagadguru Sri Sankaracharya of Kanchipuram

Sri Sri Sri Sankara Vijayendra Sarswathi Maha Swami Varu

Has been camping at Visakhapatnam being part of Dharma Vijaya Yatra

and has been blessing the devout.

On the occassion of His Holiness completing Visakhapatnam Yatra

citizens of Visakhapatnam are gratefully organizing

POURA ABHIVANDANA SABHA

at

AU CONVENTION CENTER,Beach Road,

from 5.00 PM onwards on Tuesday, 21-02-2023

We earnestly request the countless devotees with there family and friends

to take part in this auspicious function and be blessed by Sri Swami Varu

Your's in Devotional Service

Sri Sankara Matham.

CONTACT PHONE NUMBERS

98480 90255 | 98482 65155 | 91330 74370 | 98496 45932

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Gaajuwaaka : Cell: 70139 78488